

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 65 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 04, ఫిబ్రవరి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# మున్సి 'పోల్'లో..

# మేమే గెలుస్తాం !






డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## ప్రజా లాభం కన్నా సొంత లాభాలకు విలువ ఇస్తున్నారు

- ఆలోచనలో పడుతున్న ప్రజలు... పెత్తనం కోసం ఆరాటపడుతున్న నాయకులు.
- అధికారం అన్నాక ఆమాత్రం అణిచివేయొద్దా?.
- సిట్ నోటీసులు.... విచారణలతో మానసిక వేదనలు.
- పార్టీ ఫిరాయింపుల నేతలు బీఆర్ఎస్ పార్టీతోనే ఉన్నామంటున్నారు.
- ప్రచారాల్లో మాత్రం కాంగ్రెస్ పార్టీకి ఓటేయమంటున్నారు..
- అణిచివేత అక్రమ కేసులు
- అడ్డదారిలో అధికారం సాధించడం ఇవేనా రాజకీయాలు.
- ఎవరు తెలంగాణ జాతి "పిత" ఎవరు తెలంగాణ ఉద్యమ "పిత".
- సొంత కూతురితో కుటుంబం పైన దాడి చేయిస్తున్నారు.
- పార్టీలు మారినోల్లకు బిఫార్మ్....అసలు పార్టీలదారులకు పంగనామం పెడుతున్నారు.
- డాక్టర్ బరిగెల శివ




హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

అభివృద్ధికి తిరోగమన దిశలో ప్రభుత్వాలు పాలిస్తున్నాయని డాక్టర్ బరిగెల శివ తీవ్రమైన అసహనాన్ని వ్యక్తం చేశారు. ఎంతటి ప్రజా నాయకుడైన ప్రజలను ప్రలోభాలు పెడితే తప్ప రాజకీయ ప్రత్యక్ష ఎన్నికల్లో గెలవలేరనే స్థాయికి రాజకీయాలను దిగజార్చుతున్నారని వాటి వల్ల ప్రజల మనోభావాలతో పాటు ప్రజాస్వామ్య విలువలకు ఏమాత్రం రక్షణ లేకుండా పోతుందన్నారు.ఎలా గెలవాలి అనుకోవడం ఒక ఎత్తు కాగా ఎలాగైనా గెలవాలి అనుకోవడం మరొక ఎత్తు లాగ రాజకీయ ప్రస్తావనలు నడుస్తున్నాయన్నారు.బిజెపి ఎంపీలు చిందులు వేయడానికి తప్ప రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడానికి పనికిరారని తెలంగాణ ప్రజలు బలంగా విశ్వసిస్తుండగా ఒక్కొక్కరు బీఆర్ఎస్ పార్టీని పూర్తిగా అంతం చేస్తే తప్ప ప్రభుత్వాలకు తెలంగాణలో తిరుగు ఉండదని భావిస్తూ రాజకీయ ప్రణాళికలను తెలంగాణ ప్రజల మధ్య బలవంతంగా రుద్దడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజలు అనుకోని రీతిగా బిఆర్ఎస్ పార్టీని శక్తి వంచన లేకుండా బలపరుస్తున్నారని విశ్వాసం వ్యక్తపరిచారు.పార్టీ ఫిరాయింపుల నేతలు ఒకవైపు బీఆర్ఎస్ పార్టీతోనే ఉన్నామని ప్రకటిస్తూ ఏకంగా తెలంగాణ రాష్ట్ర స్పీకర్ తోనే సుప్రీంకోర్టుకు ప్రభుత్వం తరపున జవాబు చెప్పించగా పార్టీలు మారిన నాయకులు మున్సిపల్ ఎన్నికల ప్రచారాల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని తెలుపుతూ పార్టీలు మారిన నేతల అనుచరులకు బిఫార్మ్ ఇప్పించి నిజమైన కాంగ్రెస్ నాయకులకు తీవ్రమైన మోసం చేస్తున్నరన్నారు.రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ శాఖలో ఆయా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల వద్ద నిజమైన కాంగ్రెస్ నాయకులకు పార్టీలు మారిన నాయకులకు మధ్య విపరీతమైన గొడవలు జరుగుతున్నాయన్నారు.మున్సిపల్ ఎన్నికల ముందు మూడు రకాల సూత్రాలను అవలంబిస్తున్న అధికార పార్టీ అణిచివేత, అక్రమ కేసులు

- మిగతా 2లో..

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ 'ఏకగ్రీవ' బోణీ..

## మూడు చోట్ల హస్తం హవా!

మెదక్, రామగుండం, పాలమూరులో గెలుపు
మెదక్‌లో వరుసగా రెండోసారి మానస ఏకగ్రీవం
రామగుండంలో బీజేపీ అభ్యర్థి ఆరోపణలు
నేటితో ముగియనున్న నామినేషన్ల ఉపసంహరణ



5

## బీ-ఫాం వివాదాలతో వేడెక్కిన మున్సిపల్ రాజకీయాలు

అసంతృప్త నేతల ఆగ్రహంతో పార్టీ కార్యాలయాల్లో ఉద్రిక్తత
బీ-ఫాం రాకపోతే బంధాలు మాకొద్దు
బూతులతో రెచ్చిపోతున్న ఆశావాహులు
మున్సిపల్ ఎన్నికల్లో అన్ని పార్టీలకు ఎదురుదెబ్బ
అసంతృప్తుల ఆగ్రహంతో చెల్లా చెదురు..



6

## రోడ్డుపై అజాగ్రత్త తగదు.. సీపీ సజ్జనార్ హెచ్చరిక!

5

## హోంగార్డుల జీవితాల్లో వెలుగు నింపండి

స్థానికత లోపంతో సర్వం కోల్పోతున్నారు
పోలీస్ శాఖలో పెద్ద స్థాయి ఉద్యోగాలకు అనర్హులవుతున్నారు
స్థానికతే ప్రధానమైనప్పుడు జీవితాల్లో నెగ్గేదెలా
ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు హోంగార్డులను ఆదుకోవాలి



2




## బ్లేడ్ బ్యాటరీ టెక్నాలజీతో నూతన బస్సుల ఉత్పత్తి

వచ్చే త్రైమాసికం నుంచి ఆరంభం
ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ మూడో త్రైమాసిక ఫలితాల ప్రకటన
ఈ త్రైమాసికంలో 29 శాతం వార్షిక ఆదాయ వృద్ధి నమోదు
రికార్డు స్థాయిలో 385 ఎలక్ట్రిక్ వాహనాల డెలివరీ

హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

బ్లేడ్ బ్యాటరీ టెక్నాలజీతో కొత్త ఎలక్ట్రిక్ బస్సుల ఉత్పత్తి వచ్చే త్రైమాసికం నుంచి ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ ప్రారంభించనుంది. భారత ఎలక్ట్రిక్ బస్ రంగంలో తొలిసారిగా ఒలెక్ట్రా అభివృద్ధి చేసిన బ్లేడ్ బ్యాటరీ ప్యాక్‌కు లభించిన సర్టిఫికేషన్ సంస్థకు కీలక మైలురాయిగా నిలిచిందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మహేష్ బాబు వెల్లడించారు. ఇది సంస్థ టెక్నాలజీ ఆధారిత వృద్ధి వ్యూహాన్ని మరింత బలోపేతం

- మిగతా 2లో..

# మేడారం జాతరలో సేవ కార్యక్రమాలు

**అధికారులకు మంచినీరు, బిస్కెట్స్,పంపిణీ చేశారు**

**వనదేవతల జాతరలో సేవలో పాల్గొనడం బహు ఆనందనీయం**




**ములుగు జై భీమ్ న్యూస్:-**



సమ్మక్క సారలమ్మ మహకుంభ మేళ జాతర గ్రామం మేడారం మండల తాడ్వాయి జిల్లా ములుగు (ది అన్నోన్ ఫ్రెండ్ ఫౌండేషన్ ) దివాంది, లోధా అమార రెసిడెన్స్ తానే ముంబై మహారాష్ట్ర (మానవ సేవ మాధవ సేవ) అధ్యక్షులు కన్న మహదేవ్ కోశాధికారి కన్న పద్మ కన్న కుటుంబ సభ్యులు మండల గ్రామం జఫ్ఫర్గడ్ జిల్లా జనగాం బిస్కెట్ పంచడం జరిగినది. పోలీసు అధికారులు,సిబ్బంది అమ్మవారికి నిరంతర సేవ చేసి వారికి నిరంతర బిస్కట్ పంపిణీ చేయడం జరిగినది. మేడారం వనదేవతలు సమ్మక్క సారలమ్మ గద్దెలు విశాలంగా నిర్మించారు భక్తులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా దర్శనం చేసుకోవడం జరిగినది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . సీతక్క . కొండా సురేఖ . ములుగు జిల్లా కలెక్టర్.ఎండోమెంట్ అధికారులు విద్యుత్ డిపార్ట్మెంట్ . మున్సిపల్ కమిషనర్ గారికి మీడియా వారికి నిరంతరం పరిశుద్ధ సేవ కార్మిక సంఘాలు కాకతీయ వాలంటీర్ వాటర్ సప్లయ్ సిబ్బంది.వైద్య సిబ్బంది రోడ్ రవాణా సంస్థ అధికారులు సిబ్బంది నిరాతర సేవ చేసి బస్సు సర్వీసులు భక్తులకు సౌకర్యం చేశారు. సమ్మక్క సారలమ్మ పూజారులకు మా ఫౌండేషన్ ద్వారా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

# హోంగార్డుల జీవితాల్లో వెలుగు నింపండి

**స్థానికత లోపంతో సర్వం కోల్పోతున్నారు**

**పోలీస్ శాఖలో పెద్ద స్థాయి ఉద్యోగాలకు అనర్హులవుతున్నారు**

**స్థానికతే ప్రధానమైనప్పుడు జీవితాల్లో నెగ్గేదెలా**

**ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు హోంగార్డులను ఆదుకోవాలి**



**హైదరాబాద్ జై భీమ్ న్యూస్**

హోంగార్డుల జీవితాలకు ఇటు తెలంగాణలో అటు ఆంధ్రప్రదేశ్లో తీవ్రమైన అన్యాయం జరుగుతుందని చిరు రాష్ట్రాల హోంగార్డుల సంఘం నేతలు బాధపడుతున్నారు.ఇరు రాష్ట్రాల్లో పోలీసు ఉద్యోగాల నోటిఫికేషన్కు స్థానికేతర లోపం వల్ల అర్హత సాధించలేకపోతున్న హోంగార్డులను తెలంగాణ ప్రభుత్వం ఆంధ్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని హోంగార్డుల సంఘం బాధ్యులు వేడుకుంటున్నారు.తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఆంధ్ర ప్రాంతానికి చెందిన హోంగార్డులు అదే సమయంలో ఆంధ్రలో పనిచేస్తున్న తెలంగాణ ప్రాంతానికి చెందిన హోంగార్డులు ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు హోంగార్డు వృత్తిలోనికి వచ్చి ఎక్కడికక్కడే ఇరుక్కుపోయి స్థానికేతర లోపంతో చాలా ఇబ్బందులు పడుతున్నారు.రెండు రాష్ట్రాల వ్యాప్తంగా హోంగార్డుల సంఘం నేతలు అధికారులకు నాయకులకు ప్రభుత్వాలకు విన్నవించుకున్నప్పటికీ నేటికీ సమస్య పరిష్కారం కాకపోగా వయసు పైబడుతూ హోంగార్డు కోటాలో అందివచ్చిన సదవకాశాలను పోగొట్టుకుంటూ ప్రభుత్వాలు విడుదల చేస్తున్న పోలీస్ ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్లకు అనర్హులుగా ముద్ర వేసుకుంటున్నారు.చివరకు హైదరాబాదు లాంటి ప్రాంతం ఉమ్మడి రాజధానిగా విడిపోయినప్పటికీ హోంగార్డుల సమస్య స్థాన చలనం జరగకుండా తెలంగాణ వాళ్లు ఆంధ్రాలో ఆంధ్రా వాళ్ళు తెలంగాణలో హోంగార్డులుగా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ నానా ఇబ్బందులు పడుతున్నారు.ఇరు రాష్ట్రాలలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పటికిని ప్రభుత్వాలు కనికరించి చిన్న స్థాయి ఉద్యోగులైన హోంగార్డులను ఆదుకోలేకపోవడం హోంగార్డుల కుటుంబాలు ఎంతో మనోవేదన చెందుతున్నాయి ఇరు రాష్ట్రాల డీజీపీలు ఇరు రాష్ట్రాల హోమ్ ప్రిన్సిపాల్ సెక్రటరీలు ఇరు రాష్ట్రాల ప్రజాప్రతినిధులు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇరు రాష్ట్రాల హోంశాఖ మంత్రులు హోంగార్డుల దయనీయమైన స్థితిని పరిగణలోకి తీసుకొని అనేక సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్న హోంగార్డులను ఆదుకొని తక్షణ కర్తవ్యంలో భాగంగా వాళ్ల జీవితాలకు వాళ్ల కుటుంబాలకు వాళ్ల స్థానికతకు వాళ్ళ ప్రాణాలకు రక్షణ కల్పిస్తూ తగిన న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

# మున్సి 'పోల్'లో 'మేమే' గెలుస్తాం

అడ్డదారిలో అధికారం పొందుకోవడం కోసం తెగ తాపత్రయ పడుతున్నారన్నారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉందని రైతు భరోసాను నిలిపివేస్తూ ప్రస్తుత కాలం మట్టుకు స్వస్తి పలికారని అదే తరుణంలో ఎన్నికలయ్యాక రైతు భరోసా కల్పిస్తామంటూ సాగుబడిలో ఉన్న పంట భూములకు రైతు భరోసా ఇస్తామంటూ ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఇంతకాలం రైతు భరోసాను పక్కనపెట్టి మున్సిపల్ ఎన్నికలు అనగానే ప్రజల్ని మోసగించడానికి అసత్యపు ప్రచారాలను కొనసాగిస్తున్నారు.మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కోటికి పైగా చీరలు పంచి మహిళలను ఆకర్షించాలని ప్రయత్నం చేసినప్పటికీ ఇంచుమించు సమూజ్జీవులుగా కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ పోటాపోటీగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలవడం జరిగిందన్నారు.గ్రామపంచాయతీ ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలుపరచకపోగా వికలాంగుల హక్కులను పూర్తిగా కాల రాసిన ప్రభుత్వం బీసీల పట్ల వికలాంగుల పట్ల చిత్తశుద్ధిని పాటించడంలేదన్నారు.మహిళలకు 2,500 చొప్పున మహిళా భృతి చెల్లిస్తామంటూ నేటికీ మోసగిస్తూనే మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తూ అధికార పార్టీలోనికి చేరిన క్రిమినల్స్ నేర చరిత్ర కలిగినోళ్లనే పోటీలో నిలుపుతూ గెలుపునే లక్ష్యంగా ఆర్థికంగా స్థిరపడ్డ పార్టీ రాయింపుల నాయకులను రంగంలోకి దింపుతూ నిజమైన కాంగ్రెస్ నాయకులను నిజమైన బిజెపి నాయకులను ఇరు పార్టీలు మోసం చేస్తున్నాయన్నారు.ప్రచారాల్లో భాగంగా ప్రభుత్వ పక్షాన ప్రతి ప్రభుత్వ అధికారి రాష్ట్రంలోని అధికార పార్టీకి కేంద్ర ప్రభుత్వ అధికార పార్టీకి సహకరించాల్సిందేనంటు లేదంటే పోస్టింగులు ఊస్ట్ అనే పద్ధతిలో బెదిరింపులు నడుస్తున్నాయన్నారు.మొత్తం మీద గవ్వే అబద్ధాలు గవ్వే మోసాలు గద్దెనెక్కాక కూడా ఉద్దెర మాటలు మారడం లేదంటూ ప్రజలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుపట్ల విరక్తి చెందుతున్నారన్నారు.మున్సిపల్ శాఖ అభివృద్ధి కొరకు చిల్లి గవ్వ ఇవ్వని కేంద్ర ప్రభుత్వం ఎన్నికల్లో మాత్రం ఎక్కడా లేని హామీలు ఇస్తుందన్నారు.తెలంగాణ అధికార పార్టీ నాయకులు బిజెపి పార్టీ నాయకులు ఢిల్లీకి ఎన్నిసార్లు పోతున్నారో ఎందుకోసం పోతున్నారో ఏం పొంతన పట్టడం లేదు గానీ అధికారాన్ని కాపాడుకోవడం కోసం ఒకరి ప్రయాస కాగా గులాంగిరి చేస్తూ కేసుల విముక్తికి ప్రయాస పడడం అన్ని పార్టీల వంతు కావస్తుందన్నారు.ప్రతి ఏటా మనమే లక్ష కోట్ల రూపాయలు కేంద్రానికి ఇస్తున్నప్పుడు కేంద్ర ప్రభుత్వం కేవలం 40,000 కోట్లు తిరిగి రాష్ట్ర అభివృద్ధి కోసం ఇస్తున్న సందర్భంలో తెలంగాణ ప్రజాప్రతినిధులు అందరూ కేంద్ర ప్రభుత్వం దగ్గరకు లెక్కలేనన్నిసార్లు వెళ్తూ కేంద్ర మంత్రులను ప్రధాని మొదలుకొని ముఖ్య నేతలను కలుస్తూ తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని పదేపదే అడుగుతుండడం కేంద్రం వివక్షత చూపుతుండడం వికారంగా ఉందన్నారు.అన్ని పార్టీల నాయకులు పరువు తక్కువ మాటలతో ఇంకెంతకాలం ప్రజల్ని మోసగిస్తారు అంటూ నాయకులు ఆడే అబద్ధాలకు మండిపడుతున్న ప్రజలను చూసైనా ప్రజల పట్ల ప్రజాస్వామ్యం పట్ల మర్యాదగా మెలగాలని తెలిపారు.ప్రజలు తెలంగాణలో మరల బీఆర్ఎస్ పార్టీని విశ్వసిస్తూ ఆదరిస్తున్నారని దానివల్ల ఒక్కసారిగా తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ గ్రాఫ్ పెరుగుతుందన్నారు.ప్రతి ఎన్నికలకు ఒక్కొక్క రకమైన అణిచివేత ప్రణాళిక నియమాలను పాటిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించడంలో రాటు తేలిపోతున్నారంటూ తెలంగాణ ప్రజలు భావిస్తున్నారు.మున్సిపల్ శాఖలు అభివృద్ధి చెందేదెన్నడో దేవుడికే తెలియదు గానీ ఎన్నికల హామీల అబద్ధాలు మాత్రం రాష్ట్రాన్ని ఊహించని కష్టాల్లోనికి నెట్టి వేస్తున్నాయన్నారు.మున్సిపాలిటీల ప్రయోజనాలను కాపాడడం కోసం ' జరుగుతున్న ఎన్నికల్లో అధికార పార్టీ కొత్తగా ఉద్యోగం నోటిఫికేషన్ పేరున ప్రజలను యువతను ఆకర్షించుకోవాలని ప్రయత్నం చేస్తూనే త్వరలో రైతు భరోసా కల్పిస్తామని రైతులను దగ్గరికి తీసుకునే ప్రయత్నాలను ముమ్మరం చేస్తుందన్నారు.ఎన్నికల పోలింగ్ దగ్గర పడుతున్న సందర్భంలో బీఆర్ఎస్ పార్టీని వెంటాడుతున్న అణిచివేతను అదునుగా చేసుకొని ప్రతిపక్ష నాయకులను ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనివ్వకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన నాయకులు ఎన్నికల్లో జోరుగా ప్రచారం చేసుకుంటూ అందరు కలిసి బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేస్తూ ఓడించాలని తీవ్రంగా శ్రమిస్తున్నారన్నారు.ప్రజా తీర్పు ఎలా ఉండబోతున్నప్పటికిని అధికార యంత్రాంగం మాత్రం అధికారంలో ఉన్న ప్రభుత్వాలకి ఎక్కువ అనుకూలంగా సహకరించే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మున్సిపల్ శాఖల ప్రాంతాల్లో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా యువత ప్రజలను ఆయత్త పరుస్తూ రాజకీయ నాయకులు తలపెడుతున్న ప్రలోభాలకు డబ్బులకు ఏ ఇతరత్రా వ్యక్తిగత లాభ సాయంకాలకు తలోగ్గకుండా ప్రజాస్వామ్యాన్ని గెలిపిస్తూ నిజాయితీ వైపు నిలబడాలని కోరారు.ఏదేమైనా అబద్ధాలతో అందలం ఎక్కాలని నిరంతర ప్రక్రియగా కొనసాగుతున్న రాజకీయాలు మారనంతకాలం ప్రజాస్వామ్యం కూని అవ్వడంతో పాటు ప్రజల కష్టాలు పెరుగుతూనే ఉంటాయన్నారు.గెలుపోటముల విషయానికి వస్తే ఏ పార్టీ నాయకుల ధీమా ఆ పార్టీ నాయకులకు ఉన్నప్పటికిని ప్రచారాల సమయంలో అధికారిక సమావేశాల సమయాల్లో అబద్ధాలు ఆడటం మాత్రం రాజకీయ నాయకులకు వెన్నతో పెట్టిన విద్యలాగా మారుతుంది అన్నారు.తెలంగాణ జాతిపిత ఎవరు తెలంగాణ ఉద్యమ పిత ఎవరో తెలంగాణ రాజకీయ నాయకుల జీవిత చరిత్రను బట్టి తెలంగాణ ప్రజలే నిర్ధారించుకోవాలన్నారు.




# బ్లేడ్ బ్యాటరీ టెక్నాలజీతో నూతన బస్సుల ఉత్పత్తి

మొదటి పేజీ తరువాయి

చేస్తుందని తెలిపారు. శుభ్రమైన, సమర్థవంతమైన , సుస్థిర మొబిలిటీ పరిష్కారాల ద్వారా దేశంలో విద్యుత్ వాహన రంగంలో వస్తున్న మార్పులకు ఒలెక్ట్రా కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. అగ్రగామి ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ, ఎం ఈ ఐ ఎల్ అనుబంధ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ (ఓ జి ఎల్ ), గత ఏడాది డిసెంబర్ 31 తో ముగిసిన మూడో త్రైమాసికం, తొమ్మిది నెలల సమీకృత ఆర్థిక ఫలితాలను సోమవారం ప్రకటించింది. ఈ ఫలితాలను అదే రోజున జరిగిన బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశంలో ఆమోదించారు. ఈ సందర్భముగా మహేష్ బాబు మాట్లాడుతూ బ్లేడ్ బ్యాటరీ సాంకేతిక పరిజ్ఞానంతో నూతన బస్సుల ఉత్పత్తి ప్రణాళికను వెల్లడించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సర మూడో త్రైమాసికంలో ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ అత్యుత్తమ పనితీరును కనపరిచింది. ఈ ఒక్క త్రైమాసికంలోనే అత్యధికంగా 385 ఎలక్ట్రిక్ వాహనాలను డెలివరీ చేసి సంస్థ కొత్త రికార్డును నెలకొల్పింది. ఈ డెలివరీలు సంస్థ కార్యనిర్వహణ సమర్థతకు నిదర్శనంగా నిలిచాయి. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే డెలివరీలు 37 శాతం పెరిగాయి. మూడో త్రైమాసికంలో కంపెనీ ఆదాయం రూ 663.60 కోట్లకు చేరుకొని, వార్షికంగా 29 శాతం వృద్ధిని నమోదు చేసింది. అదే సమయంలో వడ్డీ, పన్నులు, తరుగుదల, రుణ విమోచనకు ముందు ఆదాయం రూ 97.10 కోట్లుగా నమోదై, గత ఏడాదితో పోలిస్తే 19 శాతం వృద్ధిని సాధించింది. మెరుగైన ఆపరేషనల్ సామర్థ్యం వల్ల ఈ ఫలితాలు సాధ్యమయ్యాయి. ఈ త్రైమాసికంలో పన్నుల ముందు లాభం రూ 64.07 కోట్లుగా ఉండగా, నికర లాభం రూ 46.68 కోట్లుగా నమోదైంది. ఒక్కో షేర్‌కు లాభం రూ 5.65 ఒలెక్ట్రా ప్రకటించింది. ఈ త్రైమాసికంలో డెలివరీ చేసిన 385 ఎలక్ట్రిక్ వాహనాల్లో 24 ఎలక్ట్రిక్ టిప్పర్లు కూడా ఉండటం విశేషం. ఇది ఎలక్ట్రిక్ బస్సులతో పాటు ఎలక్ట్రిక్ టిప్పర్ల విభాగంలోనూ ఒలెక్ట్రా తన ఉనికిని వేగంగా విస్తరిస్తున్నదని సూచిస్తోంది. ఇప్పటివరకు మొత్తం 3,639 ఎలక్ట్రిక్ వాహనాలను డెలివరీ చేసిన సంస్థ, ప్రస్తుతం 9,439 ఎలక్ట్రిక్ వాహనాల బలమైన ఆర్డర్ బుక్‌తో రాబోయే త్రైమాసికాలకు గట్టి ఆదాయ అవకాశాలను కలిగి ఉంది. గడచిన తొమ్మిది నెలల కాలానికి సంబంధించి ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ స్థిరమైన వృద్ధిని నమోదు చేసింది. ఈ సమయంలో ఆదాయం రూ 1,667.45 కోట్లు నమోదు చేసింది. ఇది గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 23 శాతం పెరిగింది. వడ్డీ, పన్నులు, తరుగుదల , రుణ విమోచనకు ముందు ఆదాయంరూ 246.08 కోట్లకు చేరుకొని 13 శాతం వృద్ధిని సాధించింది. పన్నుల ముందు లాభం రూ 166.33 కోట్లుగా ఉండగా, నికర లాభంరూ 122.14 కోట్లుగా నమోదై గత ఏడాదితో పోలిస్తే స్థిరమైన వృద్ధిని చూపించింది. ఈ సందర్భంగా ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మహేష్ బాబు మాట్లాడుతూ,సంస్థ చరిత్రలోనే అత్యధికంగా ఒక్క త్రైమాసికంలో 385 ఎలక్ట్రిక్ వాహనాలను డెలివరీ చేయడం ఎంతో సంతోషకరమని తెలిపారు. కార్యనిర్వహణ సామర్థ్యం మరియు క్రమబద్ధమైన అమలుపై నిరంతర దృష్టి పెట్టడం వల్లే ఆదాయం, లాభాల్లో ఈ స్థాయి వృద్ధిని సాధించగలిగామని ఆయన పేర్కొన్నారు.

# సంక్షేమ హాస్టళ్ల సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టాలి

## రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజన్ ఘటనలపై కమిటీ ఏర్పాటు చేయాలి

## పీడీఎస్‌యూ అధ్యక్ష, కార్యదర్శి.. ఎం. వెంకట్ రెడ్డి, ఏ. సాంబ



**హన్మకొండ(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ వసతిగృహాలు, గురుకులాల్లో చోటుచేసుకుంటున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు హన్మకొండ పట్టణంలోని ఏకశిలా పార్కు సమీపంలోని జార్జిరెడ్డి భవనంలో పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో పీడీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏ. సాంబ మాట్లాడుతూ... సంక్షేమ వసతిగృహాలు, గురుకులాల్లో నాణ్యతలేని, కాలం చెల్లిన ఆహార పదార్థాల వినియోగం వల్ల విద్యార్థులు తరచూ అస్వస్థతకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం నామమాత్రపు చర్యలకే పరిమితమవుతోందని విమర్శించారు. విద్యా సంవత్సరం ముగింపు దశకు చేరుకుంటున్నప్పటికీ, సంవత్సర ఆరంభంలో తలెత్తిన సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదన్నారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థులు మౌలిక వసతుల లేమితో చదువుపై దృష్టి సారించలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. పేద విద్యార్థుల సంక్షేమం పేరుతో పథకాలు ప్రకటిస్తున్న ప్రభుత్వం, అవి క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయా అనే విషయాన్ని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అద్దె భవనాల్లో నడుస్తున్న వసతిగృహాల్లో సరిపడ గదులు లేకపోవడం, తాగునీరు, మరుగుదొడ్ల వంటి మౌలిక సదుపాయాల కొరతతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రిలేక పోవడం వల్ల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనలపై తక్షణమే కమిటీ ఏర్పాటు చేసి సమగ్ర విచారణ చేపట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ డిమాండ్ చేసింది. వసతిగృహాల సమస్యలు వెంటనే పరిష్కరించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించకపోతే ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. పవన్, ఏ. సతీష్, ఆర్. రంజిత్, సహాయ కార్యదర్శులు కే. గణేష్, జే. గణేష్, రాష్ట్ర నాయకులు అర్జున్, వంశీ,రాజు, విజయ్, వినోస్, రవి తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క-సారలమ్మ జాతర అవమానంపై ఉధృత నిరసనలు






### ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చట్టపరమైన చర్యలు కోరిన మైనారిటీలు

**హన్మకొండ, 03 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలో నిర్వహించిన సమ్మక్క--సారలమ్మ జాతర సందర్భంగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ వ్యాఖ్యలను నిరసిస్తూ వరంగల్, హనుమకొండ జిల్లాల మైనారిటీ నాయకులు సోమవారం హనుమకొండ కలెక్టరేట్ ఎదుట భారీగా ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దగ్ధం చేసి కలెక్టరేట్‌ను ముట్టడించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. జిల్లా మైనారిటీ ఛైర్మన్ మీర్జా అజీజుల్లాహ్ బేగ్ మాట్లాడుతూ, సమ్మక్క--సారలమ్మ జాతరలో అమ్మవారు గద్దపైకి రాకముందే ఎమ్మెల్యే తన కుటుంబంతో కలిసి గద్దపైకి ఎక్కడం వల్ల లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తే ప్రమాదం ఉందని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాతరను శాంతియుతంగా నిర్వహించాలనే ఉద్దేశంతో విధుల్లో ఉన్న పోలీసులు ప్రోటోకాల్ ప్రకారం వ్యవహరించాలని కోరినప్పటికీ, ఆ సూచనలను పట్టించుకోకుండా ఎమ్మెల్యే హుజురాబాద్ రహదారిపై కూర్చుని కరీంనగర్ పోలీస్ కమిషనర్‌పై వివాదాస్పదమైన, అవమానకర వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ఆ వ్యాఖ్యలు ముస్లిం మైనారిటీల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని, అవి పూర్తిగా అనుచితమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను అగౌరవపరిచేలా ఉద్దేశపూర్వకంగా విద్వేష భావంతో మాట్లాడినందుకు ఎమ్మెల్యేపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మైనారిటీ నాయకులు డిమాండ్ చేశారు. అలాగే టీఆర్ఎస్ పార్టీ వెంటనే ఆయనను సస్పెండ్ చేయాలని, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో తన గెలుపులో మైనారిటీ ఓట్లు కీలక పాత్ర పోషించిన విషయాన్ని మర్చిపోయి ఈ విధంగా వ్యవహరించడం బాధాకరమని వారు వ్యాఖ్యానించారు. జిల్లా మైనారిటీ వైస్ ఛైర్మన్ ఏం.ఎ. షబ్బీర్ (తబ్బు) మాట్లాడుతూ, ప్రజల కోసం పనిచేయాల్సిన ప్రజాప్రతినిధి ప్రజా భద్రత బాధ్యతలు నిర్వర్తిస్తున్న పోలీస్ కమిషనర్‌పై ఈ స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. ఇలాంటి వ్యక్తి ఎమ్మెల్యే పదవికి అనర్హుడని పేర్కొంటూ టీఆర్ఎస్ నుంచి వెంటనే బహిష్కరించాలని, లేనిపక్షంలో తమ నిరసనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ఘటనపై పాడి కౌశిక్ రెడ్డిపై సుబేదారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు మైనారిటీ నాయకులు మీడియాకు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా మైనారిటీ ఛైర్మన్ మీర్జా అజీజుల్లాహ్ బేగ్, వైస్ ఛైర్మన్లు ఏం.ఎ. షబ్బీర్ (తబ్బు), ఎం.డి. బాఖి, జిల్లా మైనారిటీ జనరల్ సెక్రటరీలు వహీద్, బిలాల్ (బబ్లూ), మైనారిటీ నాయకులు ఎం.డి. షాకీర్, డా. అక్బర్ షేక్, కాంగ్రెస్ నాయకులు ఎం.డి. సమద్, అబ్దుల్ సమీ, వహీద్, ఎం.డి. సజ్జా, అబ్దుల్ ఆసిమ్, సయ్యద్ అథర్, ముస్లిం మైనారిటీ కుల పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఒక్కొక్కరి తలపై..రూ.1.34 లక్షల అప్పు !

**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**




దేశంలోని 147 కోట్ల మంది జనాభాలో ప్రతి ఒక్కరిపై ఈ ఏడాది మార్చి నాటికి రూ.1.34 లక్షల అప్పుంది. ఇది వ్యక్తులు చేసిన అప్పు కాదు!. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న రుణం!!. అయినప్పటికీ.. ఈ సంవత్సరం(2026-27) కూడా భారీ స్థాయిలో అప్పులు చేయాల్సి వస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.14.61 లక్షల కోట్ల అప్పులు చేసిన కేంద్రం.. రాబోయే ఆర్థిక సంవత్సరానికి ఏకంగా రూ.17.2 లక్షల కోట్ల రుణాలు తీసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తీసుకున్న రుణానికి 17 శాతం ఎక్కువ కావడం గమనార్హం. 2026-27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం రూ.53.47 లక్షల కోట్లకు బడ్జెట్ ప్రవేశపెట్టింది. ఇందులో మార్కెట్ నుంచి మొత్తం రూ.17.2 లక్షల కోట్లు సేకరించాల్సి ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల వెల్లడించారు. 2025-26 సవరించిన అంచనాల ప్రకారం కేంద్రం మొత్తం అప్పులు రూ.1,97, 18,016 కోట్లు కాగా.. మార్చి 2027 నాటికి ఇది 2,14,82,050 కోట్లకు చేరనుంది. ఇక జీడీపీలో రుణ నిష్పత్తిని 55.6 శాతానికి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వాస్తవానికి ఈ నిష్పత్తి 2019లో 50 శాతంలోపే ఉంది. ఇక తాజాబడ్జెట్‌లో జీడీపీలో ద్రవ్యలోటును 4.3 శాతంగా అంచనా వేశారు.

## ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజ్నెవా భద్రకాళి అమ్మవారి దర్శనం




**వరంగల్, 03 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని మంగళవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజ్నెవా దర్శించారు. అమ్మవారి దర్శనం కోసం ఆలయానికి వచ్చిన ఆమెకు ఆలయ ధర్మకర్త తోనుపునూరి వీరన్న ఘన స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణంలో ఆమెకు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో ఆహ్వానం పలికి, వేద మంత్రోచ్చారణల మధ్య సన్నిధికి తీసుకువెళ్లారు. ముందుగా ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతి దర్శనం చేసుకున్న అనంతరం భద్రకాళీ అమ్మవారి గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి అభిషేకం, అలంకరణ పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో సాగాయి. భక్తులు, ఆలయ సిబ్బంది, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఆలయం భక్తి వాతావరణంతో మోగింది. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ స్నపన మండపంలో ముఖ్య అర్చకులు చెప్పెల వెంకటనాగరాజ శర్మ, వేదపండితులు ప్రదీప్‌కుమార్ శర్మలు కలిసి మహాదాశీర్వచనం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి శేషవస్త్రాలను బహూకరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. భద్రకాళీ అమ్మవారి కృపతో ప్రజలకు శాంతి, సౌభాగ్యం, సుఖసంతోషాలు కలగాలని ఆమె ఆకాంక్షించినట్లు ఆలయ వర్గాలు తెలిపారు. ఆలయ పరిపాలన తరఫున ఈ కార్యక్రమాలను కార్యనిర్వహణాధికారి, సహాయ కమిషనర్ రామల సునీత పర్యవేక్షించగా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శన ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్శన సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీ ఉన్నప్పటికీ భద్రత, క్రమశిక్షణతో కార్యక్రమాలు ప్రశాంతంగా కొనసాగాయి.

## గాయపడిన హోంగార్డుకు అండగా నిలిచిన ట్రాఫిక్ పోలీసులు

### మానవత్వానికి మరో పేరు - హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ విభాగం

**హన్మకొండ, 3 ఫిబ్రవరి 2026 (జై భీమ్ న్యూస్)**




హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు డి. శ్యామ్ బాబు ఇటీవల తీవ్ర ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న వేళ, తన విభాగం నుంచి వచ్చిన సహాయం ఆయన కుటుంబానికి పెద్ద ఊరటగా నిలిచింది. గత నెల జనవరి 22న తన ఇంటి నిర్మాణ పనుల్లో నిమగ్నమై ఉండగా, అకస్మాత్తుగా కుక్కలు మీదకు రావడంతో భయంతో కాలుజారి భవనం పై నుంచి కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో ఆయనకు వెన్నుపూసకు, కాలుకు తీవ్ర గాయాలు కాగా, వెంటనే స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. దీర్ఘకాలిక చికిత్స అవసరం కావడంతో ఖర్చు భారీగా పెరిగి కుటుంబంపై తీవ్రమైన ఆర్థిక భారం పడింది. ఈ విషయం తెలుసుకున్న హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ అధికారులు, సిబ్బంది వెంటనే స్పందించారు. మానవీయతతో ముందుకు వచ్చి తమ వంతు సహాయంగా రూ.50,000 సమీకరించారు. అంతేకాకుండా, ఆసుపత్రి యాజమాన్యంతో చర్చించి చికిత్స బిల్లులో రూ.45,000 మినహాయింపు ఇప్పించి, హోంగార్డు కుటుంబానికి మరింత ఊరటనిచ్చారు. మంగళవారం హనుమకొండ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సీతా రెడ్డి సిబ్బందితో కలిసి ఆసుపత్రికి వెళ్లి గాయపడిన శ్యామ్ బాబును పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ధైర్యం చెబుతూ, సిబ్బంది సమకూర్చిన ఆర్థిక సహాయాన్ని స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ విభాగం అధికారులు మాట్లాడుతూ, "మనతో కలిసి పనిచేసే ప్రతి ఒక్కరి కష్టసుఖాలు మనవే. శ్యామ్ బాబు త్వరగా కోలుకుని మళ్లీ విధుల్లో చేరాలని ఆకాంక్షిస్తున్నాం" అని తెలిపారు. ఈ ఘటనతో ఖాకీ యూనిఫాం వెనుక దాగి ఉన్న మానవత్వం మరోసారి బయటపడిందని స్థానికులు కొనియాడుతున్నారు. విధుల్లోనే కాదు, ఆపదలోనూ సహచరుడికి అండగా నిలిచిన హనుమకొండ ట్రాఫిక్ పోలీసుల సేవాభావానికి అందరూ అభినందనలు తెలియజేస్తున్నారు.

## రియల్-టైమ్ డేటా అనలిటిక్స్‌తో భవిష్యత్‌కు దారితీసే అవకాశాలు

### విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ విభాగం అవగాహన కార్యక్రమం



**హన్మకొండ, 03 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

విశ్వవిద్యాలయ గోల్డెన్ జూబిలీ ఉత్సవాల సందర్భంగా కంప్యూటర్ సైన్స్ విభాగంలో విద్యార్థులకు అవగాహన కల్పించే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విభాగ పూర్వ విద్యార్థి, బెంగళూరులోని ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ రేనేటిక్ ప్రైవేట్ లిమిటెడ్ ఇంజనీర్ శరత్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని రియల్--టైమ్ డేటా అనలిటిక్స్ పై విలువైన ఉపన్యాసం అందించారు. శరత్ బాబు మాట్లాడుతూ, డేటా ఉత్పత్తి సమయంలో ఎదురయ్యే అడ్డంకులను అధిగమించి, అత్యవసర పరిస్థితుల్లో డేటాను విశ్లేషించి, క్షణాల్లో నిర్ణయాలు తీసుకోవడానికి రియల్--టైమ్ డేటా అనలిటిక్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా బ్యాంకింగ్, ఈ--కామర్స్, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాల్లో మోసాలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవడానికి ఈ సాంకేతికత కీలకమని వివరించారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మోసాలు, పొరపాట్లు పెరుగుతున్నాయని, సరైన అవగాహనతో వాటి నుంచి రక్షించుకోవచ్చని సూచించారు. రియల్--టైమ్ డేటా అనలిటిక్స్ రంగంలో విద్యార్థులకు విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని కూడా తెలిపారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ బి. రమ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ, ఎం.సి.ఏ, ఎం.ఎస్‌సి (కంప్యూటర్ సైన్స్) విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించేందుకు నిపుణులు, పరిశ్రమ అనుభవజ్ఞులతో అకాడమిక్ కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ విధమైన కార్యక్రమాలు విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు సిద్ధం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఆధునిక డేటా అనలిటిక్స్ రంగంపై స్పష్టమైన దృష్టిని పొందారని నిర్వాహకులు తెలిపారు.

## ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని కొనసాగించాలి - వీసీ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి

**హన్మకొండ, 03 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయంలో నాల్గవ తరగతి ఉద్యోగి పి. కొమురయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా సెనెట్ హాల్‌లో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమం విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ, ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని కొనసాగిస్తూ సంతోషంగా జీవించాలని కొమురయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత తరం ఉద్యోగులు, ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగుల సమయపాలన, నిబద్ధత, విధిపట్ల కర్తవ్య భావన వంటి విలువలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. దీర్ఘకాలంగా విశ్వవిద్యాలయానికి సేవలందించిన పి. కొమురయ్యను శాలువా, జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల బాధ్యులు, పలువురు బోధనా మరియు బోధనేతర సిబ్బంది పాల్గొని కొమురయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం విశ్వవిద్యాలయంలో సేవల విలువను మరోసారి గుర్తు చేసిన సందర్భంగా నిలిచింది.

## చుక్కలు చూపిస్తున్న దోమలు ప్రజారోగ్యంపై ముప్పు!

**నాచారం (జై భీమ్ న్యూస్)**

నాచారం,ఉప్పల్, పీర్జాదిగూడ,రామంతాపూర్, బోడుప్పల్ ప్రాంతాల్లో దోమల విజృంభణ రోజురోజుకీ తీవ్ర రూపం దాలుస్తోంది. సాయంత్రం అయ్యిందంటే బయట నిలబడలేని పరిస్థితి. చిన్నపిల్లలు,వృద్ధులు, గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డెంగ్యూ, మలేరియా,వైరల్ జ్వరాల భయం ప్రజలను వెంటాడుతోంది. ఎంటామలజీ విభాగాన్ని సంప్రదిస్తే "సరైన మిషన్లు లేవు, మేము చేయగలిగేది ఏమీలేదు" అనే సమాధానం రావడం ప్రజల్లో ఆందోళనను మరింత పెంచుతోంది. ముఖ్యంగా ముసి నది పరివాహక ప్రాంతాల్లో నివసించే వారి పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. నిల్వ నీరు, డ్రెయిన్లలో చెత్త,కాలువల శుభ్రత లేకపోవడం వల్ల దోమల పెంపకం నియంత్రణ లేకుండా కొనసాగుతోంది.



**ప్రజల డిమాండ్లు..**

తక్షణమే ఫాగింగ్, లార్విసైడింగ్ చేపట్టాలి. ముసి పరివాహక ప్రాంతాల్లో ప్రత్యేక శుద్ధి డ్రైవ్ నిర్వహించాలి. ఆధునిక మిషన్లు, ప్రభావవంతమైన మందులు అందుబాటులోకి తీసుకురావాలి. డ్రెయిన్ల శుభ్రత,నిల్వ నీటి తొలగింపుపై నిరంతర పర్యవేక్షణ చేయాలి. ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఇది నిర్లక్ష్యం చేయదగిన సమస్య కాదు. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలి.ఇప్పుడే కదలాలి లేదంటే పరిణామాలు తీవ్రం!

జై భీమ్
POWER OF PEOPLE

# వడ్డేపల్లిలో క్యాన్సర్ అవగాహన కార్యక్రమం





**హన్మకొండ, 03 ఫిబ్రవరి 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. రామలింగం సూచనల మేరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ సమన్వయంతో వడ్డేపల్లిలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల్లో క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించడం, ముందస్తు పరీక్షల ప్రాముఖ్యతను తెలియజేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య మాట్లాడుతూ, మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శారీరక వ్యాయామం లోపించడం వంటివే క్యాన్సర్ కేసులు పెరగడానికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయని తెలిపారు. ఎన్‌సీడీ (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) కార్యక్రమంలో భాగంగా 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికీ క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించి, అనుమానాస్పద లక్షణాలు ఉన్న వారిని రిఫరల్ సెంటర్లకు పంపి నిర్ధారణ చేయిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 692 క్యాన్సర్ కేసులు గుర్తించామని వెల్లడించారు. క్యాన్సర్ రోగులకు మెరుగైన చికిత్స అందించేందుకు ప్రభుత్వం క్యాన్సర్ డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేసిందని తెలిపారు. త్వరలో పాఠశాల విద్యార్థుల కోసం హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించనున్నట్లు కూడా ప్రకటించారు. డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఎం. కవిత మాట్లాడుతూ, పురుషులతో పోలిస్తే మహిళల్లోనే క్యాన్సర్ బాధితులు ఎక్కువగా ఉన్నారని పేర్కొన్నారు. ఆశా వర్కర్లు ప్రతి ఇంటికి వెళ్లి మహిళలకు ఆహారం, జీవనశైలి గురించి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి మహిళ ఆరు నెలలకు ఒకసారి ప్రైమరీ హెల్త్ సెంటర్ లేదా సమీప ప్రభుత్వ వైద్యశాలలో క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. 14 నుండి 18 సంవత్సరాల బాలికలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్యాన్సర్ వ్యాక్సిన్ అన్ని ప్రభుత్వ వైద్యశాలలో అందుబాటులో ఉందని, దానిని తప్పనిసరిగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కె. రవి మాట్లాడుతూ, అనేక వ్యాధులకు మనం తీసుకునే ఆహారమే ప్రధాన కారణమని తెలిపారు. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండి పోషకాహారం తీసుకుంటే వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని అన్నారు. క్యాన్సర్ వంటి వ్యాధులకు అంకాలజీ స్పెషలిస్టులు అన్ని ప్రభుత్వ వైద్యశాలలో అందుబాటులో ఉన్నారని, ప్రజలు వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ ఏ. కిరణ్ సింగ్, కె. రవి, డాక్టర్ జి. శ్రీనివాస్ రావు, ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ పి. మాలిక (మెడికల్ ఆఫీసర్), డి.ఈ.ఎం.ఓ. వి. అశోక్ రెడ్డి, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొని ప్రజలకు క్యాన్సర్ నివారణ, ముందస్తు పరీక్షల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు క్యాన్సర్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, సమయానికి పరీక్షలు చేయించుకుంటే ప్రాణాలను కాపాడుకోవచ్చని వక్తలు హితవు పలికారు.

## కాకతీయ విశ్వవిద్యాలయంలో హాస్టల్ వ్యవస్థపై తీవ్రమైన ఆరోపణలు

### విద్యార్థుల్లో పెరుగుతున్న అసంతృప్తి

**హన్మకొండ, 03 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**




కాకతీయ విశ్వవిద్యాలయంలోని వసతి గృహాల నిర్వహణలో తీవ్ర అక్రమాలు జరుగుతున్నాయని హాస్టల్ విద్యార్థులు ఆరోపిస్తున్నారు. విశ్వవిద్యాలయానికి చెందిన పలువురు ఉద్యోగులు, ముఖ్యంగా హాస్టల్‌లకు సంబంధించిన సిబ్బంది, విద్యార్థుల మెస్‌లో ఎలాంటి ఫీజు చెల్లించకుండా ప్రతిరోజూ ఉచితంగా భోజనం చేస్తూ, దీనివల్ల భారీగా ఆర్థిక భారం విద్యార్థులపై పడుతోందని వారు వాపోతున్నారు. హాస్టల్ కామన్ మెస్‌లో కేవలం విద్యార్థులు మాత్రమే భోజనం చేయాలనే నిబంధనలు ఉన్నప్పటికీ, సిబ్బంది కూడా అక్కడే భోజనం చేస్తూ వారి భోజన వ్యయాన్ని విద్యార్థుల బిల్లుల్లో కలుపుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కారణంగా ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.26,000 నుంచి రూ.28,000 వరకు మెస్ బిల్లు చెల్లించాల్సి వస్తోందని, అందులో అక్రమంగా సిబ్బంది భోజన వ్యయం కూడా చేరుతుండటం అన్యాయమని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే కాకుండా, కొంతమంది ఉద్యోగులు విద్యార్థులపై దౌర్జన్యంగా వ్యవహరిస్తూ, ప్రశ్నించిన వారిని బెదిరిస్తున్నారని, ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకుంటూ హాస్టల్ వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా అధికారుల నిర్లక్ష్యం కారణంగా పరిస్థితి మరింత దిగజారుతోందని వారు అంటున్నారు. ఈ అక్రమాలపై వెంటనే సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. హాస్టల్ వ్యవస్థలో ప్రక్షాళన చేపట్టి, మెస్ నిర్వహణను పారదర్శకంగా చేయాలని, విద్యార్థుల హక్కులను కాపాడాలని వారు కోరుతున్నారు. సమస్యలను నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని కూడా హెచ్చరిస్తున్నారు.

## మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో పలు పరీక్షలు వాయిదా




**హైద్రాబాద్, 03 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో మునిసిపల్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పలు విశ్వవిద్యాలయ పరీక్షలను వాయిదా వేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన వివరాల ప్రకారం, ఫిబ్రవరి 7, 10 తేదీలలో నిర్వహించాల్సిన బి.టెక్ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షలను ఫిబ్రవరి 16 మరియు 18 తేదీలకు వాయిదా వేశారు. అలాగే ఫిబ్రవరి 10న జరగాల్సిన పి.జి. పరీక్షను ఫిబ్రవరి 18కు, ఫిబ్రవరి 11న నిర్వహించాల్సిన ఎంబీఏ పరీక్షను ఫిబ్రవరి 19 తేదీకి మార్చినట్లు వెల్లడించారు. విద్యార్థులు, సంబంధిత కళాశాలల యాజమాన్యాలు ఈ మార్పులను గమనించి తమ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. మిగిలిన అన్ని పరీక్షలు మాత్రం ముందుగా నిర్ణయించిన తేదీలు, కేంద్రాలు మరియు షెడ్యూల్ ప్రకారమే యథావిధిగా కొనసాగుతాయని పరీక్షల నియంత్రణ అధికారి స్పష్టం చేశారు.

## మేడారం - కన్నేపల్లిలో రేపు తిరుగువారం పండుగ

### మహాజాతర పూజా కార్యక్రమాలకు అధికారిక ముగింపు

**మేడారం, 03 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

ప్రపంచ ప్రఖ్యాత మేడారం సమ్మక్క--సారలమ్మ గద్దెలు, కన్నేపల్లి ఆలయాల్లో సమ్మక్క--సారలమ్మలకూ రేపు (బుధవారం) అత్యంత పవిత్రమైన తిరుగువారం పండుగ ఘనంగా నిర్వహించనున్నారు. మహాజాతర ప్రారంభమైన వారం రోజుల తర్వాత నిర్వహించే ఈ పండుగతో సమ్మక్క--సారలమ్మ మహాజాతర పూజా కార్యక్రమాలు అధికారికంగా ముగియనున్నాయి. ఈ సందర్భంగా పూజారులు ఉదయం నుంచే ఆలయాలను శుద్ధి చేసి, గద్దెల వద్ద ధూపదీపాలు వెలిగించి, అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. సంప్రదాయ రీతిలో మంత్రోచ్చారణలతో జరిగే ఈ పూజలు భక్తుల్లో భక్తి పరవశాన్ని నింపనున్నాయి. తిరుగువారం పండుగ రోజున గిరిజనులతో పాటు గిరిజనేతర భక్తులు కూడా పెద్ద సంఖ్యలో మేడారం, కన్నేపల్లి ఆలయాలకు చేరుకుని సమ్మక్క--సారలమ్మలను దర్శించి తమ మొక్కులు చెల్లించుకుంటారు. కుటుంబ సంక్షేమం, ఆరోగ్యం, పంటల సౌభాగ్యం కోసం భక్తులు అమ్మవార్లకు బెల్లం, కోళ్ల బలి, కొబ్బరికాయలు సమర్పించి కృతజ్ఞతలు తెలుపుతారు. ఈ తిరుగువారం పండుగతో మహాజాతరలోని అన్ని పూజా కార్యక్రమాలు పూర్తికావడంతో, భక్తులు అమ్మవార్ల ఆశీర్వాదాలతో తిరిగి తమ గ్రామాలకు బయలుదేరుతారు. మేడారం అడవుల్లో ప్రతిధ్వనించే భక్తి గీతాలు, గిరిజన సంప్రదాయాల మధ్య ఈ పవిత్ర పండుగ సమ్మక్క--సారలమ్మ మహాజాతరకు శుభమయం పలకనుంది.



## విద్యా ప్రమాణాలపై కలెక్టర్ స్నేహ శబరీష్ కఠిన వైఖరి

### మల్లకపల్లి, నారాయణగిరి జడ్పీ పాఠశాలల ఆకస్మిక తనిఖీ

**హన్మకొండ, 03 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**





హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ స్పష్టం చేశారు. మంగళవారం ధర్మసాగర్ మండలంలోని మల్లకపల్లి, నారాయణగిరి గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి, బోధన విధానం, విద్యార్థుల ప్రగతి, రికార్డుల నిర్వహణ, పాఠశాల పరిశుభ్రత, మధ్యాహ్న భోజన పథకం అమలు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ముందుగా మల్లకపల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్, పదో తరగతి డిజిటల్ క్లాస్‌రూమ్‌లో జరుగుతున్న బోధనను ప్రత్యక్షంగా వీక్షించారు. పాఠ్యాంశాలపై విద్యార్థులతో మాట్లాడి వారి అవగాహన స్థాయిని పరీక్షించారు. అనంతరం పాఠశాల పరిసరాలు, తరగతి గదుల పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, స్లిప్ టెస్టుల నిర్వహణ, రికార్డుల భద్రత వంటి అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు నాగేశ్వరిని వివిధ విషయాలపై ప్రశ్నించగా, రికార్డుల నిర్వహణలో లోపాలు, పరిసరాల శుభ్రత లోపించడం, విద్యా ప్రమాణాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం గమనించిన కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై అక్కడే ఉన్న డీఈవో ఎల్.వి. గిరిరాజ్ గౌడ్కు ప్రధానోపాధ్యాయురాలికి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు. అదే పాఠశాలలో ప్రాథమిక పాఠశాల నాలుగు, ఐదు తరగతులు జరుగుతున్న గదులను కలెక్టర్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. వంటగదిని పరిశీలించి, ఈ రోజు మెనూ, ఎంతమంది విద్యార్థులకు భోజనం వండారు, మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అనే అంశాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి నారాయణగిరి జడ్పీ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడ బాలికలు, బాలుర పదో తరగతి సెక్షన్లను సందర్శించారు. బాలికల తరగతిలో "నేచురల్ రిసోర్సెస్ (సహజ వనరులు)" పాఠం జరుగుతుండగా, విద్యార్థినులను పాఠ్యాంశానికి సంబంధించిన ప్రశ్నలు అడిగి, అదే అంశంపై తక్షణమే సమాధానాలు రాయించారు. విద్యార్థినులు రాసిన సమాధానాలను కలెక్టర్ పరిశీలించి వారి అవగాహనను అంచనా వేశారు. అనంతరం బాలుర సెక్షన్‌లో విద్యార్థులతో మాట్లాడి, వారి విద్యా ప్రగతిపై వివరాలు తెలుసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈవో డా. బి. రాంధన్, ఉపాధ్యాయులతో కలెక్టర్ ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. పాఠ్య ప్రణాళికలు, రివిజన్ విధానం, వెనుకబడిన విద్యార్థులపై తీసుకుంటున్న చర్యలు, ఉపాధ్యాయుల డైరీలు వంటి అంశాలను పరిశీలించారు. నారాయణగిరి పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండటంతో పాటు, ముఖ్యంగా పదో తరగతి బాలికల విద్యా ప్రగతిపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ, పదో తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాల పునశ్చరణను మరింత వేగవంతం చేయాలని, చదువుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారి ఫలితాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించేలా బోధన నాణ్యతను పెంచాల్సిన బాధ్యత పాఠశాల యంత్రాంగానిదేనని ఆమె స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో డీఈవో గిరిరాజ్ గౌడ్, ఎంఈవో డా. బి. రాంధన్, తహసిల్దార్ గుత్తికొండ సదానందం, ఎంపీడీవో కమటం అనిల్ కుమార్, మల్లకపల్లి--నారాయణగిరి గ్రామాల సర్పంచులు గిన్నారపు లత, పుట్ట రేణుక తదితరులు పాల్గొన్నారు.

## సఖి భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డా. సత్య శారద




**వరంగల్, 3 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ ఆటోనగర్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న వన్ స్టాప్ సఖి భవన నిర్మాణాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ నిర్మాణంలో ఉన్న సఖి భవనాన్ని పరిశీలించి పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. భవన నిర్మాణానికి అవసరమైన అదనపు నిధుల కోసం వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సఖి భవనానికి అనుబంధంగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని వెంటనే డిమార్కేషన్ చేయాలని స్థానిక తహశీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు. సఖి కేంద్రం ద్వారా మహిళలకు సమగ్ర సేవలు అందే విధంగా మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, తహశీల్దార్ శ్రీకాంత్, సఖి కేంద్ర నిర్వాహకులు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 4న తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ వేడుకలు

**హన్మకొండ, 03 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని "తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ" వేడుకలను ఫిబ్రవరి 4, 2026 (బుధవారం) ఉదయం 10.00 గంటలకు కాకతీయ విశ్వవిద్యాలయం హ్యూమానిటీస్ భవనం, రాజకీయ శాస్త్ర విభాగం సెమినార్ హాల్‌లో నిర్వహించనున్నట్లు కాకతీయ విశ్వవిద్యాలయం బీసీ సెల్ సంచాలకులు డా. సతీష్ బొడిగే ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణలో సామాజిక న్యాయం, సమానత్వం, సమగ్ర అభివృద్ధి లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో ఈ వేడుకలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

# అబద్ధాల పునాదులపై రాజకీయాలు చేసే వారికి ప్రజలే గుణపాఠం చెబుతారు

**ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు**

**వర్ధన్నపేట, ఫిబ్రవరి 2, 2026 (జై భీమ్ న్యూస్)**

వర్ధన్నపేట పట్టణంలోని మున్సిపల్ ఎన్నికల కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న 12 మంది వార్డు అభ్యర్థులను వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కె.ఆర్. నాగరాజు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబద్ధాలు, అవాస్తవాలు, దుష్ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే మాజీ ఎమ్మెల్యే, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులకు రాబోయే ఎన్నికల్లో వర్ధన్నపేట ప్రజలే సరైన గుణపాఠం చెబుతారని ఘాటుగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని తెలిపారు. ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు ముందుకు సాగుతుంటే, సంక్షేమం అందిన కుటుంబాలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నాయని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి ఒక్క రూపాయి అభివృద్ధి చేయని వారు ఇప్పుడు "రెండేళ్లలో తట్టెడు మట్టి కూడా పడలేదు" అంటూ మాట్లాడటం ప్రజలను అవమానించడమేనని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే మున్సిపాలిటీ పరిధిలోని నిరుపేదలకు 143 ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అందజేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని నాగరాజు పేర్కొన్నారు.



రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, 100 పడకల ఆసుపత్రి, మినీ స్టేడియం, మున్సిఫ్ కోర్టు, సబ్ జైలు, బంజారా భవన్ వంటి కీలక అభివృద్ధి పనులను వర్ధన్నపేటకు మంజూరు చేయించామని తెలిపారు. ప్రజల అభిప్రాయం మేరకే పట్టణంలోనే 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన జరిగిందన్నారు. తండాలను మున్సిపాలిటీలో కలిపి గిరిజనులను ఇబ్బంది పెట్టిన చరిత్ర ప్రత్యర్థులదేనని, కాంగ్రెస్ పార్టీ మాత్రం తండాలను గ్రామపంచాయతీలుగా మార్చేందుకు అసెంబ్లీలో పోరాడిందని గుర్తు చేశారు. ఈ విషయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా హామీ ఇచ్చారని తెలిపారు. కోనారెడ్డిపేట చెరువు ఆక్రమణలపై మాట్లాడే నైతిక హక్కు పదేళ్లు పాలించిన వారికి లేదని, ఇటీవల తమ స్వంత నిధులతో ఫీడర్ ఛానల్ మరమ్మతులు చేసి రైతులకు నీళ్లు అందించామని చెప్పారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలతో బడుగు, బలహీన వర్గాలకు నిజమైన న్యాయం జరుగుతోందని పేర్కొంటూ, "మీరు చేసిన అభివృద్ధి చెప్పి ఓట్లు అడగండి -- మేము చేసిన అభివృద్ధి, సంక్షేమం చెప్పి ఓట్లు అడుగుతాం" అంటూ ప్రత్యర్థులకు సవాల్ విసిరారు. వర్ధన్నపేట చెరువు కింద ఉన్న రైతులు, పట్టణ ప్రజలు తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని కోరుతూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతున్న 12 మంది అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, సీనియర్ నేతలు వరద రాజేశ్వర రావు, నిమ్మాని శేఖర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మైనారిటీ నాయకుడు మహమ్మద్ చోటే తదితరులు పాల్గొన్నారు.

## "విద్యుత్ సమస్యలపై వినియోగదారులకు నేరుగా వినిపించే అవకాశం

**ఎల్లాపూర్‌లో సీజీఆర్ఎఫ్ ప్రత్యేక ఫిర్యాదు స్వీకరణ"**




**హాసన్ పర్తి, 03 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ఉత్తర ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ టీజీ ఎన్.పి.డీ.సీ.ఎల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం సీజీఆర్ఎఫ్--× (కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ ఫోరమ్ --×) ఆధ్వర్యంలో ప్రత్యేక ఫిర్యాదు స్వీకరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చైర్‌పర్సన్ ఎన్.వి. వేణుగోపాల చారి తెలిపారు. ఈ కార్యక్రమం 05 ఫిబ్రవరి 2026 (గురువారం) న హసన్‌పర్తి మండలం యల్లాపూర్‌లోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ వద్ద ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. వరంగల్ జిల్లాలోని విద్యుత్ వినియోగదారులు తమకు ఎదురవుతున్న విద్యుత్ బిల్లులు, సరఫరా అంతరాయం, మీటర్ లోపాలు, వోల్టేజ్ హెచ్చుతగ్గులు, కొత్త కనెక్షన్లు, డిస్కనెక్షన్ సమస్యలు, లోడ్ మార్పులు, భద్రతాపరమైన అంశాలు వంటి సమస్యలపై ఈ ఫోరమ్ ముందు ఫిర్యాదులు సమర్పించవచ్చని తెలిపారు. సమస్యలకు సంబంధించిన పత్రాలు, వివరాలతో వినియోగదారులు హాజరుకావాలని సూచించారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా సీజీఆర్ఎఫ్--× ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని చైర్‌పర్సన్ వివరించారు. సమాచారం లేదా సహాయం కోసం వినియోగదారులు చైర్‌పర్సన్ ఎన్.వి. వేణుగోపాల చారి (8712481311), టెక్నికల్ సభ్యుడు కె. రమేష్ (8712481314), ఫైనాన్స్ సభ్యుడు ఎన్. దేవేందర్ (8712481316), స్వతంత్ర సభ్యుడు ఎం. రామారావు (8712481485)లను సంప్రదించవచ్చని తెలిపారు. వరంగల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలకు సత్వర పరిష్కారం పొందాలని సీజీఆర్ఎఫ్--× చైర్‌పర్సన్ కోరారు.

# రోడ్డుపై అజాగ్రత్త తగదు.. సీపీ సజ్జనార్ హెచ్చరిక!

**హైద్రాబాద్, 03 ఫిబ్రవరి 2026 (జై భీమ్ న్యూస్)**



రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ సోషల్ మీడియా వేదికగా షేర్ చేసిన ఒక షాకింగ్ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. అతివేగం, నిర్లక్ష్యం, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనల వల్ల ఎలా ప్రాణనష్టం జరుగుతోందో, కుటుంబాలు ఎలా ఛిద్రమవుతున్నాయో ఆ వీడియోలో హృదయ విదారక దృశ్యాలతో చూపించారు. ఈ వీడియో ద్వారా ప్రజలను ఉద్దేశించి సీపీ సజ్జనార్ తీవ్రంగా హెచ్చరిస్తూ, "మీ ఒక్క క్షణపు అజాగ్రత్త ఎదుటివారి జీవితాలను మాత్రమే కాదు, వారి కుటుంబాల భవిష్యత్తును కూడా అంధకారంలోకి నెడుతుంది. రోడ్డుపై ప్రతి ఒక్కరూ బాధ్యతతో ప్రవర్తించాలి. వాహనం నడిపేటప్పుడు మీ ప్రాణాలే కాదు, ఇతరుల ప్రాణాలూ మీ చేతుల్లోనే ఉంటాయి" అని పేర్కొన్నారు. ఇటీవల హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల సంఖ్య ఆందోళనకరంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ వీడియోను విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా యువత అతివేగంతో, మద్యం సేవించి, మొబైల్ ఫోన్లలో మునిగిపోయి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువవుతున్నాయని సీపీ ఆందోళన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, కార్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించడం, వేగ పరిమితులు గౌరవించడం, డ్రైవింగ్ సమయంలో ఫోన్ వినియోగం మానుకోవడం వంటి సాధారణ నియమాలు పాటిస్తే అనేక ప్రాణాలు కాపాడవచ్చని ఆయన స్పష్టం చేశారు. పోలీసులు చేపడుతున్న రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని, ప్రమాద రహిత సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలని సీపీ సజ్జనార్ కోరారు. "నియమాలు శిక్ష కోసం కాదు, మీ ప్రాణాల రక్షణ కోసమే" అని ఆయన స్పష్టంగా తెలిపారు.

# వరంగల్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు

**ఒకరికి జైలు, 13 మందికి జరిమానాలు**

**వరంగల్, ఫిబ్రవరి 3, 2026( జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఈ తనిఖీలు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్, అడిషనల్ డీసీపీ ఆర్. ప్రభాకర్ రావు, ఏసీపీ టి. సత్యనారాయణల పర్యవేక్షణలో నిర్వహించబడ్డాయి. ఈ తనిఖీల్లో డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన 14 మందిని గౌరవ మేజిస్ట్రేట్ కె. లక్ష్మీనారాయణ ఎదుట హాజరు పరచగా, కోర్టు కీలక తీర్పును వెలువరించింది. అందులో కొండగొర్ల నవీన్ (ఎస్/ఓ పోచయ్య, మహమ్ముత్తరం, భూపాలపల్లి జిల్లా) కు మూడు రోజుల జైలు శిక్ష విధించి, అతడిని హుజురాబాద్ సబ్ జైలుకు తరలించారు. మిగిలిన 13 మందికి ఒక్కొక్కరికి రూ.7,500 చొప్పున జరిమానా విధించారు. అలాగే డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనం నడిపిన ఒక వ్యక్తిని కూడా కోర్టులో హాజరు పరచగా, అతనికి రూ.500 జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు. ఈ వివరాలను వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. సుజాత వెల్లడించారు. రోడ్డు భద్రత దృష్ట్యా ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు

## యు.జి.సి. సమానత్వ కమిటీపై స్టే ఎత్తివేయాలి

**పి.డి.ఎస్.యు. డిమాండ్**

**కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థుల భారీ ర్యాలీ**




**హన్మకొండ, 03 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

దేశవ్యాప్తంగా యు.జి.సి. తీసుకువచ్చిన 'సమానత్వ ప్రోత్సాహక కమిటీ' నిబంధనల అమలుపై సుప్రీంకోర్టు విధించిన స్టేను వెంటనే ఎత్తివేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వి మరియు ఉపాధ్యక్షులు బి. నరసింహారావు డిమాండ్ చేశారు. మంగళవారం కాకతీయ యూనివర్సిటీలో పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో హ్యూమానిటీస్ బిల్డింగ్ నుంచి కేయూ పరిపాలన భవనం వరకు ప్లే కార్డులు పట్టుకొని విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో యు.జి.సి. సమానత్వ కమిటీ అమలుపై విధించిన స్టేను తక్షణమే ఉపసంహరించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యాసంస్థలు కుల, మత, ఆర్థిక, లింగ వివక్షలకు కేంద్రాలుగా మారుతున్నాయని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల స్వేచ్ఛాయుత చదువు, భావ ప్రకటన స్వేచ్ఛ, ప్రశ్నించే తత్వం దెబ్బతింటోందన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులను వివక్షతల నుంచి రక్షించేందుకు యు.జి.సి. సమానత్వ ప్రోత్సాహక కమిటీ నిబంధనలు కీలకమని, వాటిని అడ్డుకోవడం ద్వారా అగ్రవర్ణ, కుల--మతోన్మాద శక్తులు తమ ఆధిపత్యాన్ని కొనసాగించాలని చూస్తున్నాయని ఆరోపించారు. కొందరు బీజేపీ--ఆర్ఎస్ఎస్ ముసుగులో ఉన్న శక్తులు కుట్రపూరితంగా సుప్రీంకోర్టులో స్టే తెచ్చారని విమర్శించారు. 2019--2024 మధ్య కాలంలో దేశంలోని విశ్వవిద్యాలయాల్లో కుల వివక్షతలు 118.4శాతం పెరిగినట్లు నివేదికలు చెబుతున్నా, ఈ వాస్తవాలను పరిగణలోకి తీసుకోకుండా స్టే విధించడం విచారకరమన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య రంగాల్లో ముందుకు రావాలనుకునే దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల భవిష్యత్తుపై దీని ప్రభావాన్ని సుప్రీంకోర్టు లోతుగా అధ్యయనం చేసి స్టేను ఉపసంహరించుకోవాలని వారు కోరారు. యు.జి.సి. నిబంధనల అమలుపై బీజేపీ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. జిల్లా అధ్యక్షులు బోయినపల్లి అజయ్, కేయూ అధ్యక్షులు బి. బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి వి. కావ్య, అలాగే నాయకులు గణేష్, నాగరాజు, చందు, లోకేష్, శ్రీకాంత్, సింధు, సుస్మిత, శైలజ, పూజ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ 'ఏకగ్రీవ' బోణీ..

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల నగారా మోగిన వేళ, అధికార కాంగ్రెస్ పార్టీ అప్పుడే తన ఖాతాను తెరిచింది. రాష్ట్రంలోని మూడు కీలక ప్రాంతాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే మార్గం సుగమమైంది. మెదక్ మున్సిపాలిటీతో పాటు రామగుండం, పాలమూరు (మహబూబ్‌నగర్) కార్పొరేషన్లలో కాంగ్రెస్ బోణీ కొట్టింది. మెదక్ మున్సిపాలిటీలోని 32వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి గోదల మానస సాయిరాం ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు. విశేషమేమిటంటే, ఆమె గత ఎన్నికల్లోనూ ఇదే వార్డు నుంచి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వరుసగా రెండుసార్లు ఇలా ఎన్నిక కావడం ఇక్కడ చర్చనీయాంశంగా మారింది. ప్రత్యర్థులుగా ఉన్న అత్త లక్ష్మి, బీఆర్ఎస్ అభ్యర్థి జ్యోతి తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో మానస విజయం ఖాయమైంది. పెద్దపల్లి జిల్లా రామగుండం నగరపాలక సంస్థ 1వ డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి మడిపల్లి విజయ ఎన్నిక ఏకగ్రీవం కానుంది. అయితే, ఇక్కడ రాజకీయ రచ్చ మొదలైంది. కాంగ్రెస్ నాయకులు తమను బెదిరించి నామినేషన్లు విత్ డ్రా చేయించారని బీజేపీ అభ్యర్థి రీమా బిశ్వాస్ ఆరోపించారు. తన భర్తపై తప్పుడు కేసులు పెడతామని పోలీసులు బెదిరించారని ఆమె అదనపు డీసీపీకి ఫిర్యాదు చేయడం గమనార్హం. మహబూబ్‌నగర్ కార్పొరేషన్ 58వ డివిజన్ (రాజేంద్రనగర్) నుంచి కాంగ్రెస్ అభ్యర్థి రమాదేవి ఎన్నిక లాంఛనమైంది. బీజేపీ అభ్యర్థి నామినేషన్ ఉపసంహరించుకోవడంతో ఇక్కడ కూడా హస్తం పార్టీ జెండా ఎగిరింది. తెలంగాణవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు జరుగుతున్న ఈ ఎన్నికల్లో నేడు (ఫిబ్రవరి 3) నామినేషన్ల ఉపసంహరణకు చివరి రోజు. సాయంత్రం కల్లా రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని ఏకగ్రీవాలు వచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుండగా, 13న ఫలితాలు వెల్లడికానున్నాయి.

# నల్గొండలో ఏసీబీ ఉచ్చు

**రూ.20 వేల లంచం తీసుకుంటూ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అరెస్ట్**

**నల్గొండ, 03 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**



నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలంలో తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు సోమవారం ఉచ్చు వేసి ఒక మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ను లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. భూమి ఆన్‌లైన్ రికార్డుల పునరుద్ధరణ (రిస్టోరేషన్) దరఖాస్తును ప్రాసెస్ చేసి పై అధికారులకు పంపించేందుకు రూ.20,000 లంచం డిమాండ్ చేసినట్లు ఫిర్యాదుదారుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఫిర్యాదు మేరకు ముందస్తుగా పథకం రచించిన ఏసీబీ అధికారులు, గుర్రంపోడు మండల పరిషత్ కార్యాలయం (ఎంఆర్ఓ ఆఫీస్) వద్ద ఉచ్చు ఏర్పాటు చేశారు. లంచం స్వీకరిస్తున్న క్షణంలోనే అధికారులు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ను పట్టుకొని, అతని వద్ద నుంచి రూ.20,000/- నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై నిందితుడిపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి, మరింత విచారణ కొనసాగిస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం కోరే లేదా స్వీకరించే వారిపై ప్రజలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని ఏసీబీ సూచించింది.

# వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులపై సమీక్ష

**వరంగల్, 3 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**



వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రి పరిధిలో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనుల పురోగతిపై మంగళవారం ఆసుపత్రి పర్యవేక్షకులు హరీష్ చంద్ర రెడ్డి నిర్మాణ ప్రాంగణంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీజీఎంఐడీసీ, ఆర్ అండ్ బి శాఖ అధికారులు, అలాగే నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టి ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆసుపత్రి నిర్మాణ పనుల్లో వేగం పెంచి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని హరీష్ చంద్ర రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి వారం పనుల పురోగతి నివేదికను ప్రభుత్వానికి సమర్పించాల్సిందిగా కూడా సూచించారు. ఆసుపత్రికి అవసరమైన స్ట్రామ్ వాటర్ డ్రైన్స్, మంచినీటి సరఫరా వ్యవస్థ, విద్యుత్, రహదారులు తదితర మౌలిక సదుపాయాలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే మెడికల్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటు పనులను కూడా నిర్మాణంతో పాటు సమాంతరంగా చేపట్టి వేగవంతం చేయాలని తెలిపారు. ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టిను ప్రత్యేకంగా కోరారు. ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేలా ఆసుపత్రి నిర్మాణంలో నాణ్యతపై ఎలాంటి రాజీ పడకూడదని హరీష్ చంద్ర రెడ్డి స్పష్టం చేశారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభంతో వరంగల్‌తో పాటు పరిసర జిల్లాల ప్రజలకు ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయని అధికారులు తెలిపారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# మేడారం జాతర విజయానికి కీలక సేవలు

**కలెక్టర్ దివాకర్ టి.ఎస్‌కు ఘన సన్మానం**

**తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా ఆధ్వర్యంలో వేడుక**





**ములుగు, 03 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

ప్రపంచ ప్రసిద్ధ మేడారం సమ్మక్క--సారలమ్మ మహా జాతరను సజావుగా, విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. ఐఏఎస్‌ను తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ -- ములుగు జిల్లా ఘనంగా సన్మానించింది. మేడారం మహా జాతర సందర్భంగా సమ్మక్క--సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనుల్లో అహర్నిశలు శ్రమిస్తూ, స్వయంగా అక్కడే ఉంటూ పనులను పర్యవేక్షించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా జాతర నిర్వహణకు దివాకర్ టి.ఎస్ అందించిన సేవలను గుర్తించి ఈ సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు అసోసియేషన్ డైరీని బహూకరించి గౌరవించారు. అదేవిధంగా, జాతర నిర్వహణలో ముఖ్య బాధ్యతలు నిర్వర్తించిన అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీతో పాటు పలువురు రెవెన్యూ అధికారులను కూడా ఈ కార్యక్రమంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం. సంపత్ రావు, సెక్రటరీ జీవన్ కుమార్, ట్రెజరర్ ప్రకాశ్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ కొమురయ్యతో పాటు సంఘ నాయకులు ఎం. రాజు, బి. శ్రీనివాస్, లక్ష్మణ్ నాయక్, యశ్వంత్, విజయభాస్కర్, శైలజ, రఫీక్, దుర్గారావు, శంకర్, రాజేశ్వరరావు, డిరాజు, బి. బాలయ్య, టి. సారంగపాణి, జి. రాజ్ కుమార్, మాధవి, శీతల్, సునీత, సందీప్, రహీం అహ్మద్, దేవేంద్రరావు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంఘ నాయకులు మాట్లాడుతూ, కలెక్టర్ దివాకర్ టి.ఎస్ సమన్వయంతో, సమర్థ పరిపాలనతో మేడారం జాతరను ఆదర్శంగా నిర్వహించగలిగామని పేర్కొన్నారు. ఆయన అంకితభావం, ప్రజా సేవా దృక్పథం అధికారులకు, ఉద్యోగులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

# మున్సిపల్ ఎన్నికల దృశ్య పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్



**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఆదేశాల మేరకు మునిసిపల్ ఎన్నికల నిర్వహణను దృష్టిలో ఉంచుకొని పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ఎన్నికల సమయంలో శాంతిభద్రతలు కట్టుదిట్టంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందని ప్రజలకు భరోసా కల్పించడం జరిగింది. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో పరిగి డీఎస్పీ శ్రీనివాస్, పరిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని, పరిగి పట్టణంతో పాటు సున్నిత ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల కోడ్‌ను కచ్చితంగా పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా ప్రజలు ఎవ్వరూ భయాందోళనలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో అసాంఘిక చర్యలు, మద్యం అక్రమ రవాణా, నగదు పంపిణీ వంటి వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి, కుల్కచెర్ల, దోమ పోలీస్ స్టేషన్‌లకు చెందిన ఎస్. ఐలు, పరిగి సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది, ఏఆర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీదేవిని అభినందించిన జిల్లా కలెక్టర్

**వరంగల్ జై భీమ్ న్యూస్:-**



పీఎం ముద్రా లోన్ ద్వారా వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో క్యాంటిన్‌ను విజయవంతంగా నిర్వహిస్తూ ఆదర్శంగా నిలిచిన మట్టెవాడకు చెందిన మొగిలి శ్రీదేవిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం అభినందించారు.శ్రీదేవి, జనవరి 26న న్యూఢిల్లీలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కేంద్ర ప్రభుత్వ ఫైనాన్స్ సెక్రటరీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక స్వీకరించిన సందర్భంగా, ఈ కార్యక్రమానికి గుర్తింపుగా జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఆమెను ప్రత్యేకంగా సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పీఎం ముద్రా లోన్‌ను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి సాధిస్తూ ఇతరులకు ప్రేరణగా నిలవడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలని పిలుపునిచ్చారు.

# మాటలకే కాదు... చేతలకే నాయకత్వం!

**గ్రామాభివృద్ధికి మూడు గంటల భూమి విరాళం ఇచ్చిన దాసరి రవీందర్**

**సైదాపూర్, 03 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

గ్రామాభివృద్ధి మాటలకే పరిమితం కాకుండా కార్యాచరణగా మారాలని నిరూపించిన నాయకుడిగా మాజీ ఉపసర్పంచ్ దాసరి రవీందర్ గర్రెపల్లి గ్రామ ప్రజల హృదయాలను గెలుచుకున్నారు. రాజకీయాల్లో హామీలు ఇచ్చి మరిచిపోవడం సాధారణమైపోయిన ఈ రోజుల్లో, ఇచ్చిన మాటను మించి నిలబెట్టుకుంటూ ఆయన గ్రామపంచాయతీ అవసరాల కోసం మూడు గంటల భూమిని విరాళంగా అందించడం గ్రామవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. గర్రెపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మాచ మల్ల శ్రీకాంత్ గెలిస్తే గ్రామపంచాయతీకి రెండు గంటల భూమి ఇస్తానని రవీందర్ ముందుగా హామీ ఇచ్చారు. ఎన్నికల అనంతరం ఆ హామీని నెరవేర్చేందుకు ఆయన స్వయంగా ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీకి అవసరమైన భూమి విస్తీర్ణాన్ని పరిశీలించిన ఏఈ, రెండు గంటల భూమి భవిష్యత్ అవసరాలకు సరిపోదని సూచించడంతో, హామీని కేవలం నెరవేర్చడమే కాకుండా గ్రామానికి మరింత మేలు చేయాలన్న ఉద్దేశంతో అదనంగా ఒక గంట భూమిని కలిపి మొత్తం మూడు గంటల భూమిని విరాళంగా ప్రకటించారు. ఈ నిర్ణయం గ్రామాభివృద్ధిపై రవీందర్‌కు ఉన్న నిబద్ధతకు, దూరదృష్టికి నిదర్శనంగా నిలిచింది. గ్రామపంచాయతీ కార్యాలయం, అభివృద్ధి పనులు, ప్రజా అవసరాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కోసం ఈ భూమి ఎంతో ఉపయోగపడుతుందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. వ్యక్తిగత లాభాన్ని పక్కన పెట్టి, గ్రామ హితం కోసమే ఆస్తిని విరాళంగా ఇవ్వడం అరుదైన విషయమని వారు చెబుతున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ మాచ మల్ల శ్రీకాంత్, ఉపసర్పంచ్ కౌడగాని వీరేశం, గర్రెపల్లి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దోకిడి తిరుపతి, కౌడగాని హరీష్, కె. సారయ్య, వి. సారయ్యతో పాటు పలువురు నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, దాసరి రవీందర్ చేసిన ఈ భూమి విరాళం గ్రామాభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తుందని, రాబోయే తరాలకు ఇది ఒక ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. మాట ఇచ్చిన తర్వాత నిలబెట్టుకోవడమే నిజమైన నాయకత్వమని మరోసారి నిరూపించిన దాసరి రవీందర్ చర్య, గర్రెపల్లి గ్రామాన్ని మాత్రమే కాకుండా చుట్టుపక్కల గ్రామాలకు కూడా స్ఫూర్తిగా మారిందని గ్రామస్తులు గర్వంగా చెబుతున్నారు.



# ‘ల్యాండ్ లార్డ్’ సినిమాకు పన్ను మినహాయింపు కోసం డిఎస్ఎస్ అభ్యర్థన

**అంగీకరించిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య**

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

సామాజిక న్యాయం మరియు రాజ్యాంగ విలువలను సమర్థించే కన్నడ చిత్రం ‘ల్యాండ్ లార్డ్’ సినిమాకు పూర్తి పన్ను మినహాయింపు ఇవ్వాలని కోరుతూ డిఎస్ఎస్ అంబేద్కర్ వాద మరియు దళిత కార్యకర్తలు ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఫిబ్రవరి 3 మంగళవారం ముఖ్యమంత్రి అధికారిక నివాసం కావేరిలో సిద్ధరామయ్యను కలిసిన బృందం ఈ వినతిపత్రం సమర్పించారు. దునియావిజయ్ ప్రధాన పాత్రలో జడేష్ కె. హంపి దర్శకత్వం వహించిన ఇటీవల విడుదలైన కన్నడ చిత్రం ‘ల్యాండ్ లార్డ్’ కేవలం వినోద ప్రయోజనాల కోసం మాత్రమే కాకుండా, భూమి-కుల-కార్మిక-మానవ గౌరవం వంటి ప్రాథమిక సామాజిక అంశాలను తీవ్రంగా స్పృశించే ముఖ్యమైన సాంస్కృతిక చిత్రం అని వినతిపత్రంలో దళిత సంఘం నాయకులు పేర్కొన్నారు. జమీందారీ వ్యవస్థ అవశేషాలు, భూమిలేని పేదప్రజల దీర్ఘకాల పోరాటం, దళిత-సువర్ణియ వర్గాల జీవిత కష్టాలు మరియు రాజ్యాంగం సూచించిన సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం మరియు సామాజిక న్యాయం యొక్క విలువలను సామాన్య ప్రజలకు సులభంగా తెలియజేయడానికి ఈ చిత్రం ఒక ప్రయత్నం. సమాజంలో రాజ్యాంగ అవగాహనను సృష్టించడానికి మరియు ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడానికి ఇటువంటి నేపథ్య చిత్రాలు చాలా అవసరం. కన్నడ సినిమాల్లో అరుదుగా కనిపించే సామాజిక నిబద్ధత కలిగిన సినిమాలను ప్రభుత్వం ప్రోత్సహించడం సృజనాత్మకతకు మరియు ప్రజా ప్రయోజనానికి దోహదపడుతుంది. ఈ సినిమా సందేశాన్ని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు, విద్యార్థులకు, కార్మిక వర్గానికి మరియు యువతకు చేరవేయడంలో పూర్తి వినోద పన్ను మినహాయింపు గణనీయమైన పాత్ర పోషిస్తుంది. అందువల్ల, సామాజిక న్యాయం మరియు రాజ్యాంగ ఆలోచనలకు కట్టుబడి ఉన్న కన్నడ చిత్రం ‘ల్యాండ్ లార్డ్’ కు పూర్తి పన్ను మినహాయింపు ఇవ్వాలని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాన్ని వినయంగా అభ్యర్థించారు. దళిత సంఘర్ష సమితి నాయకులు మరియు దళిత కార్యకర్తల అభ్యర్థనకు స్పందిస్తూ, సామాజిక అసమానత మరియు కుల ఆధారిత దోపిడీ ఇతివృత్తంగా దునియా విజయ్ దర్శకత్వం వహించిన “ల్యాండ్ లార్డ్” చిత్రానికి పన్ను మినహాయింపు ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు సిద్ధరామయ్య తన సోషల్ మీడియాలో తెలిపారు. ప్రజలకు విలువైన సందేశాన్ని అందించడానికి, సార్వత్రిక అభిప్రాయాన్ని ఏర్పరచడానికి మరియు సామాజిక పరివర్తనను సాధించడానికి సినిమాలు అత్యంత ప్రభావవంతమైన మాధ్యమం అని నేను భావిస్తున్నాను. అటువంటి వ్యక్తులతో కలిసి నిలబడి వారు సామాజిక ఆందోళన కలిగించే సినిమా తీసినప్పుడు వారి వెన్ను తట్టడం ప్రభుత్వంగా మన నైతిక బాధ్యత అని ఆయన అన్నారు. మా ఈ నిర్ణయం రాబోయే రోజుల్లో సామాజిక వ్యవస్థపై వెలుగునిచ్చే ‘ల్యాండ్ లార్డ్’ వంటి మరిన్ని చిత్రాలకు ప్రేరణనిస్తుందని తాను నమ్ముతున్నానని ఆయన అన్నారు. ముఖ్యమంత్రికి విజ్ఞప్తిని సమర్పించేటప్పుడు, కర్ణాటక దళిత సంఘర్ష్ సమితి (అంబేద్కర్ వాద) రాష్ట్ర కన్వీనర్ మావల్లి శంకర్, సీనియర్ కవి సుబ్బు హోలెయార్, గొల్లహళ్లి శివప్రసాద్, హులికుంటే మూర్తి, చంద్రు తారాహుణసే, రవి ఇచలమర, విజయకుమార్ సోనారే తదితరులు పాల్గొన్నారు.




# డయాలసిస్ అంతం కాదు

**మరణించిన దాత కిడ్నీ ఉన్న రోగికి కొత్త జీవితం**

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

చాలా సంవత్సరాలుగా, 48 ఏళ్ల ఉన్నికృష్ణన్ జీవితం డయాలసిస్, మందులు మరియు మనుగడ కోసం ఆశలతో నిండి ఉండేది. 2022లో ఎండ్-స్టేజ్ కిడ్నీ వైఫల్యం ఉన్నట్లు నిర్ధారణ అయిన తర్వాత, అతను జీవితంపై ఆశను కోల్పోయాడు మరియు క్రమం తప్పకుండా డయాలసిస్ చేసుకునేవాడు. తన కుటుంబంలో తగిన దాత లేకపోవడంతో, అతను మరణించిన దాత కిడ్నీ మార్పిడి కోసం ఎదురు చూస్తూ ఉండేవారు. 2024లో 36 నెలల డయాలసిస్ చరిత్ర, అనియంత్రిత రక్తపోటు మరియు హైపర్‌టెన్సివ్ స్ట్రోక్ వంటి ఆరోగ్య సవాళ్లు ఉన్నప్పటికీ, చికిత్సకు కట్టుబడి ఉండటం, క్రమం తప్పకుండా డయాలసిస్ మరియు క్రమశిక్షణతో అతను తన ఆరోగ్యాన్ని కాపాడుకున్నాడు. దాత కిడ్నీ దాదాపు మూడు సంవత్సరాల నిరీక్షణ తర్వాత, రోడ్డు ప్రమాదంలో మరణించిన 18 ఏళ్ల యువకుడి నుండి మరణించిన దాత కిడ్నీ అందుబాటులోకి వచ్చింది. దాత కిడ్నీ మంచి పనితీరులో ఉంది మరియు మార్పిడికి అనుకూలంగా ఉంది. ఇదే సమయంలో బెంగళూరు నగరంలోని వైట్‌ఫీల్డ్ మెడికవర్ హాస్పిటల్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ నిశ్చయ్ బి, ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్లు డాక్టర్ ప్రమోద్ ఎస్ మరియు డాక్టర్ దిలీప్ ఎం నేతృత్వంలో కిడ్నీ మార్పిడి విజయవంతంగా జరిగింది. నిపుణుల పర్యవేక్షణ మరియు తగిన చికిత్సతో కిడ్నీ పనితీరు క్రమంగా మెరుగుపడింది. నేడు, ఉన్నికృష్ణన్ డయాలసిస్ నుండి విముక్తి పొంది మంచి కిడ్నీ పనితీరుతో సాధారణ జీవితాన్ని గడుపుతున్నారు. “కిడ్నీ మార్పిడికి అర్హులైన రోగులకు డయాలసిస్ చివరి ఆశ్రయం కాదు. సరైన స్క్రీనింగ్ మరియు పరిశోధనల తర్వాత, అటువంటి రోగులను మరణించిన దాత కిడ్నీ మార్పిడి వెయిటింగ్ లిస్ట్‌లో చేర్చవచ్చు మరియు డయాలసిస్ కొనసాగించవచ్చు. క్రమశిక్షణ, క్రమం తప్పకుండా అనుసరించడం మరియు సకాలంలో చికిత్సతో, విజయవంతమైన కిడ్నీ మార్పిడి పూర్తిగా సాధ్యమవుతుంది, ”అని డాక్టర్ నిశ్చయ్ అన్నారు. డయాలసిస్ జీవితాంతం కొనసాగుతుందనే అపోహతో చాలామంది నిరుత్సాహపడుతున్నారు. అయితే, మరణించిన అవయవ దానం ద్వారా కిడ్నీ మార్పిడి వేలాది మంది రోగులకు కొత్త జీవితాన్ని ఇస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు.



# బీ-ఫాం వివాదాలతో వేడెక్కిన మున్సిపల్ రాజకీయాలు

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ చివరి రోజు రాజకీయ వాతావరణం తీవ్రంగా వేడెక్కింది. వివిధ పార్టీల్లో బీ--ఫాం దక్కని ఆశావాహులు బహిరంగంగా అసంతృప్తిని వ్యక్తం చేయడంతో పలుచోట్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్, బీజేపీ,బీఆర్ఎస్ పార్టీల కార్యాలయాల్లో నిరసనలు, వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. టికెట్ ఆశలు నెరవేరకపోవడంతో పలువురు నేతలు పార్టీ నాయకత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీ--ఫాం ఇచ్చిన తీరు సరికాదంటూ ఆరోపణలు చేశారు. కొన్నిచోట్ల నినాదాలు, పరస్పర ఆరోపణలతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. నిన్నటివరకు కలిసి పనిచేసిన నేతలే పరస్పరం విమర్శలు చేసుకోవడం గమనార్హం. పార్టీల్లో స్థానికంగా పనిచేసిన నేతలను పక్కనబెట్టి కొత్తగా చేరినవారికి టికెట్లు ఇచ్చారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆర్థిక సామర్థ్యాన్ని ప్రమాణంగా తీసుకున్నారన్న విమర్శలు కూడా వెలువడుతున్నాయి. దీనితో పాత కార్యకర్తలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో పలుచోట్ల బీ--ఫాం రాని నేతలు బహిరంగంగా నిరసనలు చేపట్టారు. బీజేపీలో టికెట్ పంపిణీపై అసంతృప్తితో కొందరు పార్టీ మారుతామని హెచ్చరించారు. బీఆర్ఎస్‌లో సిట్టింగ్ కౌన్సిలర్లు, ఆశావాహులు టికెట్ దక్కక ఆవేదన వ్యక్తం చేయగా, కొన్నిచోట్ల భావోద్వేగ పరిస్థితులు నెలకొన్నాయి. బీ--ఫాం వివాదాల్లో మహిళా నేతలు కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తమకు రావాల్సిన టికెట్లు అన్యాయంగా ఇచ్చారంటూ ఆరోపణలు చేశారు. పార్టీ కార్యాలయాల వద్ద నిరసనలు చేపట్టిన ఘటనలు చోటుచేసుకున్నాయి. ఇక టికెట్ దక్కిన అభ్యర్థుల్లోనూ ఆందోళన నెలకొంది. అసంతృప్త నేతల సహకారం ఉంటుందా లేదా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పార్టీ నాయకత్వాలు అసంతృప్తులను బుజ్జగించే ప్రయత్నాలు ప్రారంభించాయి. బీ--ఫాం పంపిణీ నేపథ్యంలో ఏర్పడిన పరిణామాలు మున్సిపల్ ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశముందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అన్ని పార్టీలకూ ఇది అనూహ్య సవాలుగా మారిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# పరీక్షలు జీవితం కాదు - యువతకు స్ఫూర్తినిచ్చిన డా. ప్రహసిత్





### మనసు బలంగా ఉంటే భవిష్యత్ వెలుగుగా ఉంటుంది

**హన్మకొండ జిల్లా, అంబాల, 03 ఫిబ్రవరి 2026 (జై భీమ్ న్యూస్)**

కమలాపూర్ మండలం అంబాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పిహెచ్ఎస్)లో విద్యార్థులు, యువతలో పెరుగుతున్న మానసిక ఒత్తిడి, ఆత్మహత్యా ప్రవృత్తులు మరియు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. నాగరాజు ప్రోద్బలంతో, జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం (డి.ఎం.హెచ్.పి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు ప్రముఖ మానసిక వైద్యులు డా. కె. ప్రహసిత్ (సైకియాట్రిస్ట్, డి.ఎం.హెచ్.పి -- హనుమకొండ) ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు విలువైన మార్గనిర్దేశం చేశారు. పరీక్షల సమయంలో ఎదురయ్యే ఒత్తిడిని ఎలా అధిగమించాలి, భావోద్వేగాలను ఎలా నియంత్రించాలి, ఆత్మహత్య ఆలోచనలు వచ్చినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు, అలాగే డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే మానసిక--శారీరక నష్టాలపై ఆయన సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు. డా. ప్రహసిత్ మాట్లాడుతూ, "పరీక్షలు జీవితంలో ఒక దశ మాత్రమే; ఫలితాలు జీవితం కాదు. ఓటమి లేదా తక్కువ మార్కులు తాత్కాలికం మాత్రమే. జీవితంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి" అంటూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపారు. మానసిక ఇబ్బందులు ఎదురైనప్పుడు ఒంటరిగా ఉండకుండా వెంటనే నమ్మకమైన వ్యక్తులతో మాట్లాడాలని, అవసరమైతే టెలి మానస్ హెల్ప్‌లైన్ -- 14416 కు కాల్ చేసి ఉచితంగా నిపుణుల సలహా పొందవచ్చని సూచించారు. డ్రగ్స్ మెదడు పనితీరును దెబ్బతీసి భవిష్యత్తును నాశనం చేస్తాయని హెచ్చరిస్తూ, ఒకసారి అలవాటైతే బయటపడటం చాలా కష్టమని యువతకు తెలిపారు. సదస్సులో ఒత్తిడి నిర్వహణ, భావోద్వేగ సమతుల్యత, డిజిటల్ వెల్‌బీయింగ్ (సోషల్ మీడియా, మొబైల్ వాడకం ప్రభావాలు), సహాయం కోరే ధైర్యం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. చదువులో రాణించాలంటే శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వం కూడా ఎంతో కీలకమని పేర్కొంటూ, విద్యార్థులు క్రమం తప్పకుండా యోగా, ధ్యానం వంటి అలవాట్లు పెంపొందించుకోవాలని డా. ప్రహసిత్ సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ సమస్యలను స్వేచ్ఛగా పంచుకునే ధైర్యం పొందారని, మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యంలాగే ముఖ్యమని తెలుసుకున్నామని పాల్గొన్నవారు తెలిపారు. యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, ఒత్తిడిని తగ్గించి, ఆరోగ్యకరమైన జీవితానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రోజా రమణి మాట్లాడుతూ, "ఈ రోజుల్లో విద్యార్థులు చదువుతో పాటు తీవ్రమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. అలాంటి పరిస్థితుల్లో ఇలాంటి మానసిక ఆరోగ్య అవగాహన సదస్సులు ఎంతో అవసరం. డా. ప్రహసిత్ విద్యార్థులకు చెప్పిన మాటలు వారి మనసుల్లో ధైర్యం నింపాయి. పరీక్షల్లో మార్కులు మాత్రమే జీవితం కాదు అనే విషయం విద్యార్థులు గ్రహించారు. మా పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తూ విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు కృషి చేస్తాము" అని తెలిపారు. మండల వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. నాగరాజు మాట్లాడుతూ, "ఇటీవలి కాలంలో విద్యార్థుల్లో పరీక్షల ఒత్తిడి, డిప్రెషన్, ఆత్మహత్య ఆలోచనలు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం (డి.ఎం.హెచ్.పి) ద్వారా ఇలాంటి అవగాహన సదస్సులను పాఠశాల స్థాయిలో నిర్వహిస్తున్నాం. విద్యార్థులు చిన్న సమస్యలకే కుంగిపోకుండా, సమస్యలను పంచుకుని పరిష్కారాలు పొందేలా మారాలి. డా. ప్రహసిత్ గారు ఇచ్చిన మార్గదర్శనం విద్యార్థులకు జీవితాంతం ఉపయోగపడుతుంది. భవిష్యత్తులో కూడా ప్రతి పాఠశాలలో మానసిక ఆరోగ్య కార్యక్రమాలను కొనసాగిస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాము, గోవర్ధన్, సోషల్ వర్కర్ నరేష్, ఉపాధ్యాయులు సంపత్, నరసింహారెడ్డి, ఆశాలు కవిత, షన్ను తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మడికొండ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

**మడికొండ, 03 ఫిబ్రవరి 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించడం, నేర ప్రవృత్తులను నిరోధించడం అనే లక్ష్యంతో మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని మడికొండ ఎస్‌హెచ్ఓ పుల్యాల కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు రౌడీషీటర్లతో నేరుగా ముఖాముఖి చర్చలు జరిపి, వారి వ్యక్తిగత జీవితం, కుటుంబ పరిస్థితులు, ఉపాధి, సామాజిక నేపథ్యం వంటి అంశాలపై సమగ్రంగా సమాచారం సేకరించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్ఓ పుల్యాల కిషన్ మాట్లాడుతూ, "సమాజంలో ప్రతి వ్యక్తి చట్టాన్ని గౌరవిస్తూ జీవించాల్సిన బాధ్యత కలిగి ఉంటాడు. గతంలో జరిగిన పొరపాట్లను మరిచి, భవిష్యత్తును సరిదిద్దుకునే అవకాశం ప్రతి ఒక్కరికీ ఉంటుంది. నేరాలకు, అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ గౌరవప్రదమైన జీవితం గడపాలని" రౌడీషీటర్లకు సూచించారు. యువత తమ శక్తిని నిర్మాణాత్మక మార్గాల్లో వినియోగించుకుని కుటుంబాల అభివృద్ధికి, సమాజ సంక్షేమానికి తోడ్పడాలని కూడా హితవు పలికారు. పోలీసు అధికారులు రౌడీషీటర్లకు చట్టపరమైన బాధ్యతలు, నేరాలకు పాల్పడితే ఎదురయ్యే కఠిన శిక్షలు, జీవితంపై వాటి ప్రభావం వంటి విషయాలను సవివరంగా వివరించారు. శాంతియుతంగా జీవించడమే కాకుండా, ఉపాధి మార్గాలను అన్వేషించి, నైతిక విలువలతో ముందుకు సాగితే గౌరవప్రదమైన స్థానం సాధించవచ్చని



వారికి అవగాహన కల్పించారు. అలాగే, భవిష్యత్తులో ఏవైనా అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు స్పష్టంగా హెచ్చరించారు. ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతకు భంగం కలిగించే చర్యలను సహించబోమని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటారని తెలియజేశారు. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమం ద్వారా రౌడీషీటర్లలో మార్పు తీసుకురావడం, వారిని సమాజానికి మళ్లించడం ప్రధాన ఉద్దేశ్యమని మడికొండ పోలీసులు తెలిపారు. నేర నివారణే లక్ష్యంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు పోలీసుల ఈ చొరవను అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాల ద్వారా నేరప్రవృత్తులు తగ్గి, మడికొండ ప్రాంతంలో శాంతియుత వాతావరణం మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# భువనేశ్వర్‌లో ఐదు రోజుల పర్యటనను ప్రారంభించిన పీఐబీ హైదరాబాద్ మీడియా ప్రతినిధుల బృందం

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

హైదరాబాద్‌లోని పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన ఆరుగురు సభ్యుల మీడియా ప్రతినిధుల బృందం సోమవారం ఒడిశాలోని భువనేశ్వర్‌లో ఐదు రోజుల పర్యటనను ప్రారంభించింది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కీలక అభివృద్ధి పథకాలపై మీడియా బృందానికి అవగాహన కల్పించడంతో పాటు ఒడిశా సాంస్కృతిక,వారసత్వ ప్రాముఖ్యతను వెలుగులోకి తీసుకురావడం ఈ పర్యటన ప్రధాన ఉద్దేశం. ఈ బృందానికి పీఐబీ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) అడిషనల్ డైరెక్టర్ జనరల్ అఖిల్ కుమార్ మిశ్రా, ఇతర అధికారులు ఘనస్వాగతం పలికారు. మొదటి రోజున భువనేశ్వర్‌లోని పీఐబీ కార్యాలయాన్ని ప్రతినిధుల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా ఏడీజీ అఖిల్ కుమార్ మిశ్రా ఒడిశాలోని మీడియా రంగం.. పీఐబీ, సీబీసీ చేపడుతున్న వివిధ ప్రచార, అవగాహన కార్యక్రమాల గురించి వివరించారు. రెండో రోజున మీడియా బృందం సీఎస్ఐఆర్‌కు చెందిన మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ ఇనిస్టిట్యూట్‌ను (సీఎస్ఐఆర్--ఐఎంఎంటీ) సందర్శించింది. సంస్థ చేపడుతున్న పరిశోధనలు, ప్రయోగశాల సౌకర్యాలు, ఖనిజ- పదార్థ సాంకేతిక రంగాలలో అందిస్తున్న




సహకారం గురించి అక్కడి శాస్త్రవేత్తలు మీడియా ప్రతినిధులకు వివరించారు. ప్రధాన శాస్త్రవేత్త కాళీ సంజయ్ మాట్లాడుతూ.. కీలకమైన ఖనిజాల రంగంలో భారత్‌ను స్వయంసమృద్ధిగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం విధానపరమైన, వ్యూహాత్మక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కృషిలో సీఎస్ఐఆర్-ఐఎంఎంటీ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఒడిశా కళలు,సంస్కృతి, హస్తకళల గురించి తెలుసుకోవడానికి మీడియా బృందం 'కళా భూమి' మ్యూజియాన్ని సందర్శించింది. ఫిబ్రవరి 6వ తేదీ వరకు కొనసాగనున్న ఈ పర్యటనలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు, సాంస్కృతిక వారసత్వ ప్రదేశాలను ఈ మీడియా ప్రతినిధుల బృందం సందర్శించనుంది.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు శిక్ష

**కాజీపేట, 03 ఫిబ్రవరి 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, అడిషనల్ డీసీపీ రాయల ప్రభాకర్ రావు సూచనలతో, ఏసీపీ టి. సత్యనారాయణ పర్యవేక్షణలో కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మొత్తం 19 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వీరిలో ఇద్దరు వ్యక్తులు అనుమతించిన పరిమితికి మించి మద్యం సేవించినట్లు బ్రీత్ అనలైజర్ పరీక్షల్లో నిర్ధారణ కావడంతో వారిని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచారు. కోర్టు విచారణ అనంతరం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్. ఫాతిమా చిన్నప్ప మాదారపు రాజు, జన్నారపు రమేష్ అనే ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష విధించారు. వారిని అనంతరం హుజురాబాద్ సబ్ జైలుకు తరలించారు. కాజీపేట ట్రాఫిక్ సీఐ పి. వెంకన్న మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని, ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై ఇకపై కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి రోడ్డు భద్రతకు సహకరించాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది.

# హంటర్ రోడ్డులో కుటుంబంపై కత్తితో దాడి

### తల్లి-కొడుకు గాయాలు... ఆసుపత్రిలో చికిత్స

**వరంగల్, 03 ఫిబ్రవరి 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**



హనుమకొండ నగరంలోని హంటర్ రోడ్డులోని న్యూ శాయంపేట ప్రాంతంలో సోమవారం (02--03--2026) రాత్రి సుమారు 10 గంటల సమయంలో ఓ వ్యక్తి తన భార్య కుటుంబ సభ్యులపై కత్తితో దాడి చేసిన ఘటన కలకలం రేపింది. న్యూ శాయంపేటకు చెందిన కుడికాల అఖిల్ అనే యువకుడు, మూడు సంవత్సరాల క్రితం అదే ప్రాంతానికి చెందిన తన టెన్త్ క్లాస్ మేట్ సజ్వితను ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి రెండేళ్ల కుమారుడు ఉన్నాడు. అయితే గత రెండేళ్లుగా దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతుండటంతో, సజ్విత భర్తకు దూరంగా ఉంటూ హైదరాబాద్‌లోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ, ప్రస్తుతం తల్లి ఇంట్లో నివాసం ఉంటోంది. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి అఖిల్ కత్తితో భార్య వద్దకు వెళ్లి గొడవకు దిగాడు. ఆ గొడవను ఆపేందుకు ఆమె తల్లి సునీత మరియు సోదరుడు గుండు రామన్ జోక్యం చేసుకోగా, కోపోద్రిక్తుడైన అఖిల్ వారిపై కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని వెంటనే సుబేదారి ప్రాంతంలోని రోహిణి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం గుండు రామన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై సుబేదారి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు కుడికాల అఖిల్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బాక్సింగ్ ఆణిముత్యం ప్రతిభను చాటనుంది

### 69వ జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు జనగామ జిల్లా విద్యార్థిని ఎంపిక

**జనగామ (జై భీమ్ న్యూస్)**




గురుకులాలలో ఆణిముత్యం లాంటి క్రీడాకారినీలు వెలుగులోనికి వస్తున్నారని క్రీడలకు పూర్తి న్యాయం చేయడం కోసం తీవ్రంగా శ్రమించే క్రీడాకారులతయారుచేసిన గురుకులాల సంస్థలను అభినందించాలని జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ సంతోషం వ్యక్తం చేశారు.జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన తాటికాయల చరిష్మాను ప్రత్యేకించి అభినందించినారు.ఉజ్వల భవిష్యత్తుకు విద్యతో బాటలు వేసుకుంటున్న చరిత్ర గురుకులాల తరఫున బాక్సింగ్ క్రీడలో ఉత్తమ ప్రతిభను చాటుతుండడం గురుకులాల గొప్పతనం అన్నారు.ఇలాగే ఎన్నో స్థాయి పోటీలకు ఎంపిక భవిష్యత్తు అభివృద్ధి పరుచుకోవాలని మనస్ఫూర్తిగా అభినందించారు. జనగామ జిల్లా జఫర్‌గడ్ మండలం హిమ్మత్‌నగర్ గ్రామానికి చెందిన తాటికాయల చరిష్మా 69వ ఎస్‌జీఎఫ్ఐ (ఎస్ జిఎఫ్ఐ) జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికై జిల్లా, గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. చరిష్మా ప్రస్తుతం సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల,భీమరంలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది.ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ శీలం పార్థసారథి మాట్లాడుతూ,69వ జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలు ఈ నెల 5 నుండి 9 వరకు కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో నిర్వహించనున్నట్లు తెలిపారు.రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి చరిష్మా జాతీయస్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. చరిష్మా ఎంపిక పట్ల మాజీ ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ స్వామి చరణ్,మాజీ బాక్సింగ్ జిల్లా సెక్రటరీ నర్సింహులు,కోచ్‌లు మామిడిపల్లి రమేష్, సందేల శాంసన్,కళాశాల ప్రిన్సిపాల్ సుభాషిణి,పీఈటీలు వనమాల ప్రియదర్శిని,కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.ఇదే రెండవసారి చరిష్మా జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందని ఆమె తల్లిదండ్రులు చిరంజీవి,అపర్ణ తెలిపారు.తమ కుమార్తె రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామ సర్పంచ్ కడుదూరి మమత సోమయ్య చరిష్మాను అభినందిస్తూ, మన గ్రామం నుండి జాతీయస్థాయికి ఎంపిక కావడం అదృష్టంగా భావిస్తున్నాం. తెలంగాణ రాష్ట్రానికి పతకాలు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇంతల రాజు, ప్రజాప్రతినిధులు,బంధువులు, గ్రామస్థులు పాల్గొని చరిష్మాకు శుభాకాంక్షలు తెలిపారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా



# పారిశుద్ధ్య కార్మికురాలు పద్మకు రజనీకాంత్ సత్కారం

**45 సవర్ల బంగారం అప్పగించిన పారిశుద్ధ్య కార్మికురాలికి సత్కారం**
**పద్మ అనే మహిళను ఇంటికి పిలిచి బంగారు గొలుసు బహూకరించిన రజనీకాంత్**
**పద్మ నిజాయతీని మెచ్చి ఇప్పటికే సత్కరించిన సీఎం స్టాలిన్**

సూపర్ స్టార్ రజనీకాంత్ మరోసారి తన ఉదార స్వభావాన్ని, మంచి మనసును చాటుకున్నారు. నిజాయతీగా వ్యవహరించిన ఓ పారిశుద్ధి కార్మికురాలిని ఇంటికి పిలిచి స్వయంగా సత్కరించారు. ఆమె నిజాయతీని మెచ్చి ఓ బంగారు గొలుసును బహుమతిగా ఇచ్చి అభినందించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వివరాల్లోకి వెళితే, చెన్నైకి చెందిన పద్మ అనే మహిళ పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్నారు. ఈ నెల ప్రారంభంలో టీ నగర్‌లో విధుల్లో ఉండగా, ఆమెకు ఓ పర్సు దొరికింది. దాన్ని తెరిచి చూడగా, అందులో 45 సవర్ల (తులాల) బంగారు ఆభరణాలు ఉన్నాయి. ఏమాత్రం ఆశపడని పద్మ, వెంటనే తన పై అధికారులకు సమాచారం అందించి, ఆ బంగారాన్ని పాండీ బజార్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు విచారణ జరిపి, ఆ ఆభరణాలను అసలు యజమానులకు అందజేశారు. పద్మ నిజాయతీ గురించి తెలిసి పలువురు ఆమెను ప్రశంసించారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ స్వయంగా ఆమెను అభినందించి, లక్ష రూపాయల చెక్కును బహుమతిగా అందించారు. తాజాగా ఈ విషయం తెలుసుకున్న సూపర్ స్టార్ రజినీకాంత్, మంగళవారం పద్మను తన నివాసానికి ఆహ్వానించారు. ఆమె నిజాయతీని ప్రశంసించి, ఓ బంగారు గొలుసును బహూకరించారు. పేదలకు కేవలం ఐదు రూపాయలకే పరోటాలు అమ్ముతున్న మధురైకి చెందిన తన వీరాభిమాని రజనీ శేఖర్‌ను కూడా రజనీకాంత్ కొన్ని రోజుల క్రితం ఇలాగే బంగారు గొలుసుతో సత్కరించిన విషయం తెలిసిందే. ఇక సినిమాల విషయానికొస్తే, రజనీకాంత్ ప్రస్తుతం నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో 'జైలర్ 2' సినిమా పనుల్లో ఉన్నారు. దీంతో పాటు, దర్శకుడు సిబి చక్రవర్తితో చేయబోయే సినిమా షూటింగ్ ఈ ఏడాది ఏప్రిల్‌లో ప్రారంభమవుతుందని ఆయన ఇటీవలే పొంగల్ పండుగ సందర్భంగా వెల్లడించారు. కమల్ హాసన్ నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.

# ఫ్లైట్లు, రైళ్లే ఆమె మేకప్ రూములు

**జయప్రద గ్లో వెనుక ఆసక్తికర విషయాలు**
**విమానాలు, రైళ్లలోనే మేకప్ వేసుకున్న జయప్రద**
**'షరాబి' సినిమా షూటింగ్‌కు వెళుతూ ఫ్లైట్‌లో మేకప్ పూర్తి**
**రోజుకు 5 షిఫ్టులు, ఏడాదికి 15 సినిమాలు చేసిన వైనం**
**కఠినమైన డైట్, వ్యాయామంతో ఇప్పటికీ అదే గ్లో**
**ఎన్టీఆర్ వంటి లెజెండ్స్‌ను చూసి క్రమశిక్షణ నేర్చుకున్నానని వెల్లడి**



దాదాపు 300 సినిమాలు, 9 భాషల్లో నటించి దశాబ్దాల పాటు అగ్ర కథానాయికగా వెలుగొందారు జయప్రద. ఇప్పటికీ ఆమె అందం, తెరపై ఆమె చూపిన అభినయం చెక్కుచెదరలేదు. అయితే, ఆ గ్లో వెనుక ఏదో బ్యూటీ ప్రొడక్ట్ కాదు, కఠోర శ్రమ, అంకితభావం ఉన్నాయని ఆమె 'ప్రేమ ది జర్నలిస్ట్' ఇంటర్వ్యూలో వెల్లడించారు. కెరీర్‌లో అత్యంత బిజీగా ఉన్న సమయంలో షూటింగ్ కోసం విమానాలు, రైళ్లే తనకు మేకప్ రూములుగా మారిపోయిన సందర్భాలను ఆమె గుర్తుచేసుకున్నారు. తన కెరీర్‌లో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'షరాబి' సినిమా షూటింగ్ నాటి ఓ సంఘటనను జయప్రద పంచుకున్నారు. ఫ్లైట్ ఆలస్యం కావడంతో ముహూర్తం షాట్‌కు సమయానికి చేరుకోవాల్సిన ఒత్తిడి నెలకొంది. దీనికి తోడు, మొదటిసారి అమితాబ్ బచ్చన్‌ను కలవబోతున్నాననే టెన్షన్‌తో "నిజంగా వణికిపోయాను" అని ఆమె చెప్పారు. ఆ సమయంలో తన మేకప్ ఆర్టిస్ట్ అందుబాటులో లేకపోవడంతో, ఫ్లైట్‌లోనే తనకు తానుగా మేకప్ వేసుకోవాల్సి వచ్చింది. తల్లిలాంటి తన హెయిర్‌డ్రెస్సర్ సహాయంతో మేకప్ పూర్తి చేసుకుని, 'ముఝే నౌలఖా' పాట చిత్రీకరణలో పాల్గొన్నట్లు తెలిపారు. 1980 నుంచి 1984 మధ్య కాలంలో జయప్రద షెడ్యూల్ ఎంత బిజీగా ఉండేదంటే, ఒక్క ఏడాదిలో ఏకంగా 15 సినిమాలు విడుదలయ్యాయి. ఆ రోజుల్లో విమాన సర్వీసులు పరిమితంగా ఉండటంతో రైళ్లు, బస్సుల్లోనే ఎక్కువగా ప్రయాణించేవారు. రోజుకు ఐదు షిఫ్టులు పనిచేయాల్సి రావడంతో, ప్రయాణంలోనే మేకప్ పూర్తి చేసే నైపుణ్యం సాధించారు. రాజమండ్రిలో ఎన్టీ రామారావు గారితో ఉదయం 4 గంటల షాట్‌కు వెళ్లేటప్పుడు, రైలు ఆగిన స్టేషన్లలో కనుబొమ్మలు, బేస్ మేకప్ వేసుకున్న సందర్భాలున్నాయని గుర్తు చేసుకున్నారు. షూటింగ్ పూర్తయిన వెంటనే మళ్లీ చెన్నై లేదా ఊటీలోని మరో సెట్‌కు బయలుదేరి వెళ్లేవారట. ఇంతటి కఠోర శ్రమ, నిద్రలేని రాత్రులు గడిపినా ఇప్పటికీ ముఖంలో అదే కాంతిని ఎలా కాపాడుకుంటున్నారని అడగ్గా, క్రమశిక్షణే కారణమని జయప్రద తెలిపారు. బొంబాయిలో ఉన్నప్పుడు కళాకారుల కోసం ప్రత్యేకంగా రాత్రి 9 నుంచి 12 గంటల వరకు తెరిచి ఉంచే జిమ్‌కు వెళ్లేవారట. రోజుకు ఆరు గంటల పాటు డ్యాన్స్ ప్రాక్టీస్ చేసేవారు. "స్టార్‌గా కనిపించాలంటే దానికోసం కష్టపడాలి" అని ఆమె అన్నారు. ఇప్పటికీ కఠినమైన డైట్, వ్యాయామం, డ్యాన్స్‌తో తన ఫిట్‌నెస్‌ను కాపాడుకుంటున్నట్లు చెప్పారు. ప్రేక్షకుల ముందు ఎప్పుడూ గౌరవప్రదంగా కనిపించాలనే సూత్రాన్ని పాటిస్తానని, ఈ క్రమశిక్షణ ఎన్టీఆర్ వంటి మహానటులను చూసి నేర్చుకున్నానని ఆమె వివరించారు.



# నరసరావుపేట ఇంజినీరింగ్ కాలేజీలో సందడి చేసిన శ్రీలీల

**అరిచి అరిచి గొంతు పోయిందన్న శ్రీలీల**
**డ్యాన్స్ చేయమని యువకులు కోరగా**
**సానుకూలంగా స్పందించిన వైనం**
**సోషల్ మీడియాలో వీడియో వైరల్**

సినిమాలలో హీరోయిన్ గా తన కెరీర్ కొనసాగిస్తూనే ఈవెంట్స్‌కు కూడా హాజరయ్యే నటి శ్రీలీల తాజాగా నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఫెస్ట్‌కు హాజరై విద్యార్థులతో కలిసి సందడి చేశారు. ఈ సందర్భంగా శ్రీలీల మాట్లాడుతూ మిమ్మల్ని చూసిన జోష్‌లో అరిచి అరిచి గొంతు పోయిందంటూ సరదాగా వ్యాఖ్యానించింది. అందుకు స్పందించిన అక్కడి యువకులు డ్యాన్స్ చేయమని అరిచారు. అది విన్న శ్రీలీల .. 'నిజంగా పెళ్లాన్ని అడిగినట్టే అడిగారు.. డ్యాన్స్ చేద్దాం.. కమాన్' అంటూ పాజిటివ్‌గా స్పందించింది. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పెళ్లి సందణ మూవీతో తెలుగులోకి అడుగుపెట్టిన శ్రీలీల తక్కువ కాలంలోనే టాప్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. వరుసగా స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు అందుకుంటూ కెరీర్‌ను వేగంగా ముందుకు తీసుకెళ్లింది. ప్రస్తుతం శ్రీలీల తెలుగులో పవన్‌కల్యాణ్‌తో 'ఉస్తాద్ భగత్ సింగ్' మూవీలో నటిస్తుండగా, హిందీలో కార్తీక్ ఆర్యన్‌తో ఓ భారీ ప్రాజెక్ట్‌లోనూ కనిపించనుంది. అంతేకాదు, కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ మూవీలో హీరోయిన్‌గా నటించే ఛాన్స్ దక్కించుకుంది.